RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.
సంపుటి: 16 | సంచిక : 36 | గురువారం 14.5. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

# హైదరాబాద్‌లో ఉబెర్ విస్తరణ..

## సీఎం రేవంత్ రెడ్డితో సీఈవో భేటీ

**హైదరాబాద్:(తెలంగాణ వాణి)**

ప్రధాన నగరాల్లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యపై దృష్టి పెట్టాలని అవకాశం ఉంటే మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలనిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉబెర్ సంస్థకు సూచించారు. బుధవారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉబెర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలంగాణలో ఉబెర్ సంస్థ వ్యాపార కార్యకలాపాలను దారా ఖోస్రోషాహి వివరించారు.

హైదరాబాద్‌లో ఉబెర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు ఆయన తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన తొలి సెంటర్ ఇదేనని, ఇక్కడ 600 మంది ఇంజినీర్లు పనిచేస్తున్నట్లు వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబెర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆయన ముందుకు వచ్చారు. భవిష్యత్తులో మరింత విస్తరణకు ఆసక్తి చూపుతున్నట్లు దారా ఖోస్రోషాహి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సహకారం ఉండాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

దేశంలోని ప్రధాన నగరాల్లో పార్కింగ్ ప్రధాన సమస్యగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇది మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని ఉబెర్ ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. మెట్రో స్టేషన్ల దగ్గర తగిన పార్కింగ్ సౌకర్యం లేదని ఆయన తెలిపారు. దీని వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈవీ ఛార్జింగ్ సెంటర్లతో పాటు



పార్కింగ్ సెంటర్ల ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి సూచనపై తప్పకుండా అధ్యయనం చేస్తామని ఉబెర్ ప్రతినిధి బృందం తెలిపింది. హైదరాబాద్‌కు సమీపంలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉబెర్ ప్రతినిధులకు వివరించారు. 30 వేల ఎకరాల్లో నిర్మించే ఈ సిటీ ప్రపంచంలోనే ప్రత్యేకమైనదన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 500 కంపెనీలను ఫ్యూచర్ సిటీకి ఆహ్వానిస్తున్నామని, ఇప్పటికే పలు సంస్థలు తమ కార్యకలాపాల కోసం ముందుకు వచ్చాయని సీఎం తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయానికి 25 కిలోమీటర్ల దూరంలోనే ఫ్యూచర్ సిటీ ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గత డిసెంబర్‌లో ఇక్కడ నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో 100కు పైగా కంపెనీలు పాల్గొని పెట్టుబడులకు ముందుకు వచ్చాయని వివరించారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీలో ఉబెర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి సీఈఓ దారా ఖోస్రోషాహి ఆసక్తి చూపించారు. ఈ సమావేశంలో ఉబెర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబెర్ ఇండియా ఒ సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతల్లా మేము ఫొటోలు దిగి హడావిడి చేయం

## టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్:(తెలంగాణ వాణి)**

నీటి ప్రాజెక్టుల అంశాన్ని అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి వాటిని పూర్తి చేయాల్సిన అవసరం ఉందని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆంధ్రప్రదేశ్ గోదావరి, కృష్ణా నదులపై ఒక్కో ప్రాజెక్టులకు మూడు విధానాలు అమలు చేస్తున్నారని అందులో ఒకటి విఫలమైతే మరొకటి ఆచరణలోకి తీసుకువస్తున్నారని గుర్తు చేశారు. ఏపీ చేస్తున్న ప్రత్యామ్నాయాలు సరే మనం ఎందుకు ఆ రకంగా చేయలేకపోతున్నామని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టుల కోసం లక్ష 80 వేల కోట్లు ఖర్చు చేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక కూడా వేలాది కోట్లు నిధులు ఖర్చు చేస్తామంటున్నారు. కానీ ఇప్పటి వరకు గోదావరి, కృష్ణా నీళ్లలో పూర్తి వాటా వాడుకోలేకపోతున్నామన్నారు. బీఆర్ఎస్‌లో మాదిరిగా చేయం: మేము అధికారంలోకి వచ్చాక వాటర్ కమిషన్ ఏర్పాటు చేసి ఈ రెండు నది జలాలను సమర్ధవంతంగా వినియోగించుకుంటామన్నారు. జూరాల నుంచి ఏపీకి నీళ్లు వెళ్లే వరకు చిన్న ఆనకట్టు కూడా లేదన్నారు. మేము అధికారంలోకి వచ్చాక వందేళ్లు మన్నిక కలిగి ఉండేలా గేట్లతో కూడిన చెక్ డ్యామ్ లు నిర్మిస్తామన్నారు. గతంలో బీఆర్ఎస్ మాదిరిగా కొట్టుకుపోయేలా చెక్ డ్యామ్ నిర్మించి రెండు ఫోటోలు తీసుకునేలా కాకుండా శాశ్వతంగా ఉండేలా చర్యలు చేపడతామన్నారు. నీటి విషయంలో మా అంతవారే లేరు అని చెప్పుకునే బీఆర్ఎస్ నుంచి ప్రధాన మంత్రి వస్తే ఒక్క ప్రశ్నకూడా ఎందుకు అడగలేదని నిలదీశారు. తెలంగాణ ఏర్పడిందే నీళ్ల కోస అన్నారు. బనకచర్ల విషయంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్?ను కలుస్తామన్నారు.

# హిందూ మతం ఓ జీవన విధానం: సుప్రీంకోర్టు

**ఢిల్లీ (తెలంగాణ వాణి)**

ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో మహిళల ప్రవేశాలకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. హిందూ మతం ఓ జీవన విధానమని..ఓ వ్యక్తి తన విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఆలయానికి వెళ్లడం, ఆచారాలను పాటించడం తప్పనిసరేం కాదని పేర్కొంది. ఆలయాలకు వెళ్లకపోయినా.. ఇంట్లో దీపం వెలిగించుకున్నా అది హిందూయిజంపై విశ్వాసాన్ని సూచిస్తుందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. ప్రతి మత ఆచారాన్ని.. మత సంబంధిత విషయాలను న్యాయస్థానం ముందు ప్రశ్నించడం ప్రారంభిస్తే.. వందలాది పిటిషన్లు వస్తాయని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది.

# ఇక నుండి ప్రతీ ఆదివారం పెట్రోల్ బంకులు బంద్!

**ఢిల్లీ (తెలంగాణ వాణి)**



దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. మే 14 నుంచి దేశంలోని ఎనిమిది ప్రధాన రాష్ట్రాల్లో ప్రతి ఆదివారం పెట్రోల్ బంకులను మూసివేసేలా నిబంధనలు అమలు చేయనున్నట్లు సమాచారం. ఇంధన పొదుపు విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటికే ఇంధన కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రధాని తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను తగ్గించుకున్నారు. అనవసరపు ఇంధన వృధాను అరికట్టేందుకు ఆయన తన పర్యటనల్లో పొదుపు చర్యలు ప్రారంభించారు. ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కర్బన ఉద్గారాలను తగ్గించి, పర్యావరణాన్ని కాపాడేందుకు ఆదివారం సెలవు ప్రకటించాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. తొలి దశలో భాగంగా ఎంపిక చేసిన 8 రాష్ట్రాల్లో ఈ నిబంధనలు అమలు కానున్నాయి. ప్రధాని మోడీ బాటలోనే సామాన్య ప్రజలు కూడా అనవసరంగా వాహనాలు వాడకుండా ఇంధనాన్ని పొదుపు చేయాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. అయితే, ఆదివారం బంకులు బంద్ అని సోషల్ మీడియాలో వార్తలు జోరుగా ప్రచారమవుతున్నప్పటికీ, దీనిపై కేంద్ర పెట్రోలియం శాఖ నుండి గానీ, చమురు సంస్థల నుండి గానీ ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు.

# ఇంటర్ పరీక్ష రాసిన మావోయిస్టు మాజీ అగ్రనేత

**హైదరాబాద్:(తెలంగాణ వాణి)**



విప్లవ ఉద్యమం నుంచి జనజీవన స్రవంతిలోకి తిరిగి అడుగుపెట్టిన దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, నాలుగు దశాబ్దాల తర్వాత ఇంటర్మీడియట్ పరీక్ష రాయనుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. 1984-85 విద్యా సంవత్సరంలో కోరుట్ల జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న సమయంలో ఆయన విప్లవ భావజాలానికి ఆకర్షితులై రాడికల్ స్టూడెంట్ యూనియన్ ఆర్గనైజర్‌గా పనిచేశారు. అదే కాలంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలు, కేసుల కారణంగా ఆయన విద్యకు అంతరాయం ఏర్పడింది. దీంతో మిగతా అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించినప్పటికీ తెలుగు సెకండియర్ పరీక్ష మాత్రం పూర్తి చేయలేకపోయారు.ఇటీవల మావోయిస్టు ఉద్యమాన్ని వీడి సాధారణ జీవనంలోకి వచ్చిన దేవ్ జీ, అసంపూర్తిగా మిగిలిపోయిన తన విద్యను పూర్తి చేయాలనే సంకల్పంతో ఇంటర్ బోర్డు నుంచి ప్రత్యేక అనుమతి పొందారు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం నిర్వహించనున్న ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఆయన కోరుట్లలో హాజరుకానున్నారు. దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత పరీక్షా హాలులో అడుగుపెట్టనున్న దేవ్ జీ కథ ప్రస్తుతం కోరుట్ల పట్టణంలో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

# వ్యక్తిగత కారణాలతో విచారణకు రాలేకపోయా: బండి భగీరథ్

**హైదరాబాద్:(తెలంగాణ వాణి)**



పేట్‌బషీరాబాద్ పోలీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ మెయిల్ పంపాడు. ప్రస్తుతం వ్యక్తిగత కారణాలతో విచారణకు హాజరు కాలేకపోతున్నట్లు పేర్కొన్నాడు. పోక్సో కేసులో నేడు విచారణకు ఆయన హాజరు కావాల్సి ఉండగా రాలేదు. ఈ నేపథ్యంలో భగీరథ్ మెయిల్ పంపాడు.

"ప్రస్తుతం వ్యక్తిగత కారణాలతో నేడు విచారణకు హాజరు కాలేకపోతున్నాను. సంబంధిత అధికారుల ఎదుట హాజరై దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాను. కేసుకు సంబంధించిన ఆధారాలు సేకరించేందుకు రెండు రోజుల గడువు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను. విచారణకు హాజరయ్యేందుకు మరో తేదీ సూచించగలరు" అని భగీరథ్ పేర్కొన్నాడు.



# రెండు వాహనాల కాన్వాయ్‌తోనే మోదీ ప్రయాణం

**ఢిల్లీ (తెలంగాణ వాణి)**

ప్రధాని నరేంద్ర మోదీ కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్య భారీగా తగ్గింది. రెండు వాహనాల కాన్వాయ్‌తోనే ఆయన ప్రయాణించారు. ఇంధన పొదుపుచర్యల్లో భాగంగా ఈ మేరకు మార్పులు చేశారు. పశ్చిమాసియాలో సంక్షోభం నేపథ్యంలో దేశ ప్రజలకు పొదుపు మంత్రం పాటించాలని సూచించిన ప్రధాని మోదీ.. స్వయంగా వాటిని పాటిస్తున్నారు. ఈక్రమంలోనే తన అధికారిక కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను తగ్గించారు.

సాధారణంగా, ప్రధాని కాన్వాయ్‌లో సాయుధ మెర్సిడెస్-మేబ్యాక్ ఎస్650 గార్డ్, రేంజ్ రోవర్లు, టయోటా ఫార్చ్యూనర్లు, ఎస్కార్ట్ వాహనాలు, జామర్ యూనిట్లతో సహా కనీసం 12-15 వాహనాలు ఉంటాయి. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా తన అధికారిక కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని మోదీ ఆదేశించినట్లు ఉదయం స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ అధికారులు వెల్లడించారు. ప్రొటోకాల్ ప్రకారం ఆయన వెళ్లే దారుల్లో తప్పనిసరి భద్రతా ఏర్పాట్లు కొనసాగిస్తామన్నారు.

**కాన్వాయ్ సైజును కుదించుకున్న కేంద్ర మంత్రులు**

ఇంధన పొదుపుపై ప్రధాని మోదీ పిలుపు మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సహా పలువురు మంత్రులు తమ కాన్వాయ్ సైజును రెండు వాహనాలకు కుదించుకున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ సైతం కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను తగ్గించుకున్నట్లు వెల్లడించారు.

# సామాన్యుడికి బ్యాడ్ న్యూస్..

## పశ్చిమాసియా యుద్ధం కొనసాగితే దేశంలో ఇంధన ధరలు పెరుగుదల

**ఢిల్లీ (తెలంగాణ వాణి)**



పశ్చిమాసియాలో ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో దేశీయంగా చమురు ధరలు పెరగనున్నాయనే ప్రచారం నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం మరింత కాలం పాటు కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచాల్సి రావచ్చని తెలిపారు. తాజాగా స్విట్జర్లాండ్‌లో స్విస్ నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్య నిధి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించింది. చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయి. ఈ పరిస్థితి ఇంకెంత కాలం సాధ్యమవుతుంది అనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. పరిస్థితులను బట్టి చమురు ధరలు పెరిగితే అది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా వస్తువుల రవాణా ఖర్చులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి దారి తీస్తుందన్నారు. దేశీ మారకద్రవ్య నిల్వలను కాపాడుకోవడానికి పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించుకోవాలని మరియు బంగారం కొనుగోళ్లను వాయిదా వేసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛంద పొదుపును కోరిన నేపథ్యంలో గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేశారు.

కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.9 శాతంగా, ద్రవ్యోల్బణం సగటున 4.6 శాతంగా ఉంటుందని ఆర్బీఐ అంచనా వేసింది. అయితే యుద్ధం కారణంగా వృద్ధి నెమ్మదించి, ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. ఆర్బీఐ తన కీలక పాలసీ రెపో రేటును ఏప్రిల్‌లో 5.25 శాతం వద్ద యథాతథంగా ఉంచింది. భారతదేశ ద్రవ్యోల్బణం మార్చిలోని 3.40 శాతం నుండి ఏప్రిల్‌లో 3.48శాతానికి స్వల్పంగా పెరిగింది. ప్రభుత్వం పెరిగిన ముడి చమురు ధరలను భరించడంతో ఇది అంచనాల కంటే తక్కువగా నమోదైంది. అయినప్పటికీ, మధ్యప్రాచ్య సంఘర్షణ కారణంగా పెరుగుతున్న ఇంధన ధరలు భవిష్యత్ అంచనాలపై ప్రభావం చూపుతుండటంతో భవిష్యత్‌పై ఆందోళన నెలకొంది. రూపాయిని కాపాడాలంటే ఆర్‌బిఐ వడ్డీ రేట్లు పెంచాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. నాటిక్సిస్ సీనియర్ ఆర్థికవేత్త ట్రిన్ గుయెన్ మాట్లాడుతూ.. ఇంధన ధరలను కృత్రిమంగా తక్కువగా ఉంచడం వల్ల డిమాండ్ అధికంగానే ఉంటుందన్నారు. కాబట్టి భారతదేశం పెరిగిన ఇంధన వ్యయాలను వినియోగదారులపైకి చేరనివ్వాలన్నారు.

# బలపరీక్షలో నెగ్గిన విజయ్ సర్కార్

**ఢిల్లీ (తెలంగాణ వాణి)**



తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా ఎన్నికైన టీవీకే అధినేత విజయ్ శాసనసభలోనూ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలో విజయ్ ప్రభుత్వం స్పష్టమైన మెజార్టీతో నెగ్గింది. బలపరీక్షకు సంబంధించి ఈ ఉదయం విజయ్ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ చేపట్టిన అనంతరం స్పీకర్ ఓటింగ్ నిర్వహించారు. ఇది ఆసక్తికరంగా సాగింది. సాధారణ ఓటింగ్ మాదిరిగా కాకుండా.. ఒక్కో సభ్యుడి పేరు పిలుస్తూ ఎమ్మెల్యేల సమ్మతిని సభాపతి నమోదు చేసుకున్నారు. ఇందులో విజయ్ ప్రభుత్వానికి మద్దతుగా 144 మంది ఎమ్మెల్యేలు ఓటేశారు. 22 మంది సభ్యులు వ్యతిరేకించారు. బలపరీక్ష సమయంలో అసెంబ్లీ నుంచి డీఎంకే సభ్యులు వాకౌట్ చేశారు. టీవీకే (ఎఖ) ప్రభుత్వానికి కాంగ్రెస్, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీలు మద్దతిచ్చాయి. అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలు కూడా సీఎంకు అనుకూలంగా ఓటేశారు.

**అన్నాడీఎంకే అన్నాడీఎంకే**

అంతకుముందు చర్చ సందర్భంగా శాసనసభలో ఒకింత గందరగోళం నెలకొంది. అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిసామి మాట్లాడుతూ.. విజయ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలకు ఆయన డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. బలపరీక్షకు ముందు తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం కలవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఐక్యంగానే ఉందని.. తమ ఎమ్మెల్యేలంతా విజయ్‌కు వ్యతిరేకంగా ఓటేస్తారని పళనిస్వామి తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలు ఖండించారు. తామంతా విజయ్‌కే మద్దతిస్తామని రెబల్ వర్గం నేత వేలుమణి స్పష్టంచేశారు.

**రీల్ ప్రభుత్వం: ఉదయనిధి స్టాలిన్**

ఇక చర్చలో డీఎంకే ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. "ఈ రాష్ట్రానికి రియల్ ప్రభుత్వం కావాలి. రీల్ ప్రభుత్వం కాదు. టీవీకే ప్రభుత్వానికి మెజార్టీ లేదు. మా కూటమిలోని పార్టీలు ఇప్పుడు మద్దతివ్వడం వల్లే విజయ్ గట్టెక్కగలుగుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేల కొనుగోళ్లకు పాల్పడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోంది" అని ఉదయనిధి విమర్శించారు. అనంతరం బలపరీక్ష ఓటింగ్‌లో తాము పాల్గొనబోమంటూ సభ నుంచి డీఎంకే సభ్యులు వాకౌట్ చేశారు.

**హామీలన్నీ నెరవేరుస్తాం: విజయ్**

చివర్లో విజయ్ మాట్లాడారు. తమ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన పార్టీలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. "మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఉంటుంది. లౌకిక విధానాన్ని అవలంబిస్తూ పాలన సాగిస్తాం. గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. అందరికీ సామాజిక న్యాయాన్ని అందించే బాధ్యత మాది" అని విజయ్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఓఎస్‌డీ నియామకంపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. దాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారి (రాజకీయ)గా రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్‌ను నియమించడంపై పలు పార్టీల నుంచి వ్యతిరేకత ఎదురైంది.

234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలుపొందింది. ఇందులో విజయ్ రెండుచోట్ల పోటీ చేశారు. డీఎంకే 59, అన్నాడీఎంకే 47 చోట్ల గెలుపొందింది. కాంగ్రెస్ 5, పీఎంకే 4, ఐయూఎంఎల్ 2, సీపీఐ 2, వీసీకే 2, సీపీఎం 2, భాజపా 1, డీఎండీకే 1, ఏఎంఎంకే 1 చోట విజయం సాధించాయి.

# ప్రసన్న రాణికి చైతన్య యూనివర్సిటీ పీహెచ్.డి ప్రదానం

**హనుమకొండ, తెలంగాణ వాణి**



కాకతీయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న దాసరి ప్రసన్న రాణి చైతన్య డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ నుండి భౌతిక శాస్త్రంలో డాక్టరేట్‌ను అందుకున్నారు. డాక్టర్ దాసరి ప్రసన్న రాణి "మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ సోలార్ సిస్టమ్స్" అనే అంశంపై యూనివర్సిటీ ఆచార్యులు ప్రొఫెసర్ పర్యవేక్షణలో ఆమె పరిశోధన పూర్తి చేశారు. తన పరిశోధనలో భాగంగా ఆస్ట్రేలియాలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ప్రస్తుతం ఆమె కాకతీయ యూనివర్సిటీ కి చెందిన ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు మరియు విద్యార్థులు దాసరి ప్రసన్న రాణిని అభినందించి, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు , విద్యార్థులు అబినందించారు.

# ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి

**కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు లేకుండా చర్యలు**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




**నిర్మల్, మే 13 (తెలంగాణ వాణి)**
మొక్కజొన్న, వరి ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆయన ధాన్యం గోదాములకు తరలింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతశీ చేయాలనీ ఆదేశించారు. ఇప్పటికే టోల్ ప్లాజాలు, చెక్‌పోస్టుల వద్ద ఖాళీ లారీలను గుర్తించి ధాన్యం తరలింపునకు వినియోగిస్తున్నామని తెలిపారు. అవసరానికి అనుగుణంగా మరిన్ని లారీలు సమకూర్చుకోవాలని సూచించారు. లారీలు సమకూర్చే ప్రాంతాలు, అన్‌లోడింగ్ కేంద్రాల వద్ద రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ తదితర శాఖల సిబ్బందిని షిఫ్ట్‌ల వారీగా నియమించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం సంచులు నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే స్థానిక కూలీలను హమాలీలుగా నియమించుకోవాలని తెలిపారు. 25 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో అన్‌లోడింగ్ పాయింట్లు ఉన్న కేంద్రాల నుంచి ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ గోదాములతో పాటు ప్రైవేట్ గోదాములు, రైతు వేదికలు తదితర ప్రాంతాల్లో కూడా ధాన్యం నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వరి, మొక్కజొన్న ధాన్యం తరలింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేందుకు పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాలు, ఇతర తనిఖీ కేంద్రాల్లో తగిన పోలీసు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఎస్పీ శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారులు, మేనేజర్లు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేష్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు

**ఆధునిక వైద్యంతో క్యాన్సర్ రోగులకు కొత్త ఆశలు**

**సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ప్రముఖ హెమటాలజిస్ట్ వైద్యులు శ్రీనివాస్ చక్రవర్తి**

**కరీంనగర్ మే13 (తెలంగాణ వాణి)**



రక్త క్యాన్సర్ చికిత్స రంగంలో ఆధునిక సాంకేతికతలు, అత్యాధునిక వైద్య పద్ధతులు విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయని ప్రముఖ హెమటాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ చక్రవర్తి తెలిపారు. కరీంనగర్ యశోద ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంతో పోలిస్తే ప్రస్తుతం బ్లడ్ క్యాన్సర్ చికిత్స మరింత ఖచ్చితంగా, సమర్ధవంతంగా మారిందన్నారు. బ్లడ్ క్యాన్సర్ చికిత్సలో ప్రస్తుతం "టార్గెటెడ్ మెడిసిన్స్,ఇమ్యూనో థెరపీ" కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ ఆధునిక చికిత్సల వల్ల ఆరోగ్యకరమైన కణాలకు నష్టం కలగకుండా కేవలం క్యాన్సర్ కణాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని చికిత్స అందించడం సాధ్యమవుతోందన్నారు."ప్రెసిషన్ థెరపీ" ద్వారా రోగి పరిస్థితిని బట్టి ప్రత్యేక చికిత్స అందిస్తున్నామని, దీనివల్ల చికిత్స ఫలితాలు మరింత మెరుగుపడుతున్నాయని చెప్పారు. అలాగే "కార్-టి సెల్ థెరపీ"ను "లివింగ్ డ్రగ్"గా అభివర్ణిస్తూ, రోగి స్వంత కణాలను శిక్షణ ఇచ్చి క్యాన్సర్ కణాలపై పోరాడే విధంగా మార్చడం ఈ విధానంలోని ప్రత్యేకత అని తెలిపారు. ఈ థెరపీ ద్వారా కొన్ని క్లిష్టమైన రక్త క్యాన్సర్ కేసుల్లో కూడా ఆశాజనక ఫలితాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఆధునిక బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ పద్ధతుల వల్ల రోగులు ఎక్కువకాలం మెరుగైన జీవన ప్రమాణాలతో జీవించే అవకాశాలు పెరిగాయని ఆయన అన్నారు. గతంలో అందుబాటులో లేని పలు అధునాతన చికిత్సలు ఇప్పుడు భారతదేశంలో కూడా సామాన్య ప్రజలకు అందుబాటులోకి వస్తుండటం వైద్య రంగంలో సానుకూల పరిణామమని డాక్టర్ శ్రీనివాస్ చక్రవర్తి పేర్కొన్నారు.

# విద్యార్థులకు సన్మానం

**జగిత్యాల: మే 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మూడవ రోజు కార్యక్రమంలో బాగంగా కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. కళాశాల టాపర్ గా నిలిచిన లైఫ్ సైన్సెస్ విద్యార్థి శివరాత్రి మానస, బిఏ లో ఫలక్, అస్నా తక్రీం, ఫిజికల్ సైన్సెస్ లో అస్మిత, బీ.కాం.లో భూమిక, ఓవరాల్ బెస్ట్ పెర్ఫార్మర్ గా నిలచిన కళ్లెడ మేఘన ను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ టి. ప్రమోద్ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి.చంద్రయ్య అకాడమిక్ కో-ఆర్డినేటర్ కె.రామచంద్రం, డి సుజాత, జి.నీరజ, ఎస్.మల్లికార్జున్, యాస్మిన్, ఇర్ఫానా, ఎ.నవీన్, పి.వీణ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జిని ప్రారంభించిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని

**7 లక్షలు సొంత ఖర్చులతో గ్రామ రైతుల కోసం బ్రిడ్జిని నిర్మించిన సిపిఐ నేతలు పొన్నెకంటి బ్రదర్స్**

**జూలూరుపాడు, మే 13, (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మండలపరిధిలోని గుండెపుడి గ్రామంలో ప్రజల రైతుల అవసరాలమేరకు సుమారు 7లక్షలు ఖర్చు చేసి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాగా ఇట్టి బ్రిడ్జి ప్రారంబోత్సవానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరై బ్రిడ్జి ప్రారంబించినరు ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరు మీద గ్రామస్తులకోసం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనే ఆలోచన చాలా గొప్పదని గ్రామ ప్రజలకోసం పొన్నెకంటి కుటుంబ సభ్యుల ఆలోచన గొప్పదని ఆయనను అభినందించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, కాల్లూరు వెంకటేశ్వరరావు కొమ్మిని పాండురంగారావు దుద్దుకూరి సుమంత్ కొమ్మిని నాగేశ్వరరావు మరియు గ్రామ పెద్దలు , మరియు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలి

**రైతుల సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**చౌటుప్పల్, మే 13 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి రైతుల తరపున మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాలు తూకం పేరుతో రైతుల నుండి అధిక కిలోలు దోపిడీ జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన అక్రమాలను పూర్తిగా అరికట్టాలని, రైతులకు న్యాయం జరిగేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన బస్తాల లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలనీ, రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులను తాలు పేరుతో ఇబ్బందులకు గురి చేయకుండా వారి సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను మాజీ ఎమ్మెల్యే కోరారు. రైతుల పక్షాన ఎల్లప్పుడూ పోరాడుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.



## కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి సన్నిధిలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రత్యేక పూజలు



**కొమురవెల్లి మే 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి, శ్రీ మల్లికార్జున స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి కోసం ప్రార్థించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్, కిసాన్ సెల్ బొచ్చు ఎల్లయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, మాజీ సర్పంచ్ చెరుకు రమణా రెడ్డి, యూత్ సెక్రటరీలు ఉప్పల వంశీ, యేనిశెట్టి కిరణ్, టౌన్ యూత్ గుండా మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈగ కనకరాజు, సార్ల కొల్ బాయ్ కనకయ్య, పుట్ట శ్రీనివాస్, చింతల రమేష్ మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో ఇందిరమ్మ గృహ ప్రవేశం

**ఎల్లారెడ్డి మే 13 తెలంగాణ వాణి ప్రతినిధి**
ఎల్లారెడ్డి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి బాదిని సరోజన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కుర్మ సాయిబాబా, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి లలిత వెంకటరామిరెడ్డ, గ్రామ సర్పంచ్ శ్రీ గాది అంజయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామ కార్యదర్శి గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .శ్రీమతి బాదిని సరోజన గతంలో హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. సొంత ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న వారి కుటుంబానికి శాసనసభ్యులు శ్రీ మదన్ మోహన్ చొరవతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం వారి జీవితంలో కొత్త ఆశలను నింపింది. ఈ సందర్భంగా బాదిని సరోజన మాట్లాడుతూ, "మాకు సొంత ఇంటి కలను నిజం చేసిన ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు జీవితాంతం రుణపడి ఉంటాం. ఇప్పుడు మా స్వగ్రామంలోనే ఉండి పని చేసుకుంటూ ఆనందంగా జీవించగలుగుతున్నాం" అని భావోద్వేగంతో తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలందరూ "జై కాంగ్రెస్... జై మదన్ అన్న!" అనే నినాదాలతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ శుభకార్యానికి విచ్చేసి ఆశీర్వదించిన ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కుర్మ సాయిబాబాకి, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు మరియు కార్యకర్తలకు బాదిని సరోజన మరియు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# ధాన్యాన్ని గోదాములకు త్వరితగతిన తరలించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

**లక్షెట్టిపేట, మే 13 (తెలంగాణ వాణి)**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా రవాణా శాఖ అధికారి గోపి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ క్రాంతి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్టార్ 1, 2, 3, 4 లకు సంబంధించిన ట్రాన్స్పోర్ట్ గుత్తేదారులతో వరి ధాన్యం కొనుగోలు, ధాన్యం తరలింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని, సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 6 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని ఒక రోజులో దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియ అనుసంధానంగా జరగాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యం తరలిస్తున్న లారీలను అటవీ చెక్ పోస్ట్ ల వద్ద ఆపకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లారీల డ్రైవర్లు, సిబ్బందికి రైస్ మిల్లుల వద్ద త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ లో నమోదు ప్రక్రియ త్వరగా చేపట్టాలని, కొనుగోలు చేసే సమయంలో తడిసిన ధాన్యాన్ని కేటాయించబడిన రైస్ మిల్లులకు మాత్రమే పంపించాలని, రైస్ మిల్లర్ల యజమానులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు సహకరించాలని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండలం గుల్లకోట, మిట్టపల్లి లలో గల శివ సాయి, శ్రీరామచంద్ర, శ్రీరామ రైస్ మిల్లులను జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి బ్రహ్మారావు, లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి సందర్శించి రైస్ మిల్లు యజమానులకు పలు సూచనలు చేశారు. కేటాయించబడిన వరి ధాన్యం త్వరగా దిగుమతి చేసుకోవాలని, వరి ధాన్యం దిగుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలని తెలిపారు. తదనంతరం కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గాను గోదాముగా మార్చిన దండేపల్లి మండలం లింగాపూర్ లో గల రామ్ లక్ష్మణ్ డిఫాల్టర్ రైస్ మిల్ ను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయబడి కేటాయించబడిన ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## ఉత్తమ విద్యా కమిటీ చైర్మన్‌గా బిట్ల దీప

**చౌటుప్పల్, మే 13 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విద్యా వారోత్సవాలలో మండల పరిధి జైకేసారం గ్రామ జడ్పి పాఠశాల నుండి ఉత్తమ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా బిట్ల దీప అవార్డు స్వీకరించారు.ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా గ్రామాల సర్పంచులు, మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడు శేషారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే...



**కుత్బుల్లాపూర్,మే 13 (తెలంగాణ వాణి)**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ పాత్రికేయులు శేషారెడ్డిని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ , పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. రుద్ర అశోక్. వేణు యాదవ్. పాపిరెడ్డి. సాయిలు యాదవ్. రాయి విగ్నేష్. మైలారం రాజు. సాయి నరసింహ. తదితరులుపాల్గొన్నారు.

# చరణ్ కౌశిక్ యాదవ్ ప్రమాణ స్వీకార మహోత్సవం

**శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్,మే 13 (తెలంగాణ వాణి)**
మాసబ్ ట్యాంక్ విజయనగర్ కాలనీలో గల కార్యాలయంలో తెలంగాణ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ చైర్మన్గా పదవి బాధ్యతలు చేపట్టిన చరణ్ కౌశిక్ యాదవ్ గారికి కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలియపరచిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అనంతరం వారు మాట్లాడుతూ పదవి బాధ్యతలు చేపడుతున్న చరణ్ కౌశిక్ యాదవ్ , భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని అదేవిధంగా తనకి కేటాయించిన కార్పొరేషన్ అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిమ్మీ దేవేందర్, షాకీర్, వేణు, సుజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## ఆది జాంభవ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి



**మందమర్రి టౌన్ మే 13 (తెలంగాణ వాణి విలేకరి)**
ఆది జాంభవ సంఘం ఆధ్వర్యం లొ బుధవారం పట్టణంలోని ఆర్ టి సి సమీపంలో మజ్జిగ పంపిణి చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు దాసరి రాజనర్సు, కంబాల రాజనర్సు. ఎల్లారం, లు మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా సంఘం ఆధ్వర్యం లొ గత పది రోజులుగా పట్టణ ప్రజలకు మజ్జిగ,, అంబలి పంపిణి చేస్తున్నట్లు తె లిపారు. ఈ సందర్భంగా పంపిణి కార్యక్రమానికి సహకరిస్తున్నసంఘం సభ్యులకు, దాతలకు దన్యవాదాలు తెలిపారు.

## మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లొ చేరిన బిఆర్ఎస్ సర్పంచ్



**మందమర్రి టౌన్, మే 13 (తెలంగాణ వాణి విలేకరి)**
మండలం లోని సారంగపల్లి పంచాయితీ బిఆర్ఎస్ సర్పంచ్ బచ్చలి రాములు సారంగపల్లి గ్రామంలొ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి సమక్షంలోలో బుధవారం కాంగ్రెస్ లొ చేరారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ రాములు మెడలో కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి స్వాగతించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై ఆకస్మిక దాడి



**లక్షెట్టిపేట, మే 13 (తెలంగాణ వాణి).**
పట్టణంలోని బాలాజీ లాడ్జిలో మంగళవారం రాత్రి పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో సీఐ రమణమూర్తి, ఎస్సై సురేష్ , పోలీస్ సిబ్బంది తో కలిసి లాడ్జిపై ఆకస్మిక దాడి చేసి ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేశారు. పట్టుబడ్డ ఆరుగురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. ఎస్సై సురేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టుబడ్డ నిందితులను నరేందుల సతీష్, రాందేని తిరుపతి, హేమంత్ కుమార్, ఏ సమ్మయ్య, ఏం హనుమంతరావు, సయ్యద్ అబ్బాస్, నల్మాస్ మణిదీప్ లుగా గుర్తించారు. నిందితుల వద్ద నుండి వద్ద నుండి యాభై రెండు పేక ముక్కలు, ఒక లక్ష ఇరవై వేల ఏడువందల డెబ్బై రూపాయల నగదు, ఆరు మొబైల్ ఫోన్స్, టి ఎస్ 19 హెచ్ 5838 నంబర్ గల స్కూటీ తో పాటు ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.. ఆరుగురు నిందితుల పాటు లాడ్జి యజమాని పై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.

## పాఠశాల విద్య- ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ



**ఎల్లారెడ్డి, మే 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
పాఠశాల విద్య- ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు (11-05-2026 నుండి17-05-2026 వరకు) నిర్వహించడం జరుగుతుంది . దీనిలో భాగంగా పాఠశాల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం అనే లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ గౌరవ సర్పంచులు, పురపాలక సభ్యులకు అవగాహన కల్పించడానికి 13.05.2026. నాడు నియోజకవర్గస్థాయిలో ఎల్లారెడ్డి లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయము 9. 00గంటలకు ఎల్లారెడ్డి మండల విద్యాధికారి ఎల్ రాజులు, సభా అధ్యక్షతన వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఆర్డిఓ ప్రభాకర్, ఏఎంసీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ దశరథం, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, ఎంపీడీవ, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నియోజకవర్గ సర్పంచులు, నియోజకవర్గ మండల విద్యాధికారులు పాల్గొనడం జరిగింది

# జర్మనీలొ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి -మంత్రి వివేక్ వెంకటస్వామి

**మందమర్రి టౌన్ మే 13 (తెలంగాణ వాణి విలేకరి)**
దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లొ సి ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగు లకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగు తుందని, ఇప్పటికే బడ్జెట్ లొ 90 కోట్లు కేటాయించా రని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యం లొ జర్మనీ దేశం లో కల్పించే ఉద్యోగ అవ కాశాలను నిరుద్యోగ యు వత సద్వినియోగం చేసు కోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు. పట్టణంలోని స్కిల్ డే వ్ లఫ్ ట్రైనింగ్ సెంటర్ లొ బుధవారం జర్మనీ జాబ్ ట్రైనింగ్ క్యాంఫ్ నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు నైపుణ్యాభి వృద్ధి, భాషా శిక్షణ, వృత్తి పరమైన శిక్షణ ద్వారా స్థానిక యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశా లు కల్పించడమే తెలంగా ణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ప్రధాన లక్ష్యమని అన్నారు. జర్మనీలో ఉద్యోగ అవ కాశాల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు జూన్ 10, నుండి మందమర్రి లొ ప్రారంభ మవుతాయని అన్నారు. నైపుణ్యం కలిగి న అభ్యర్థులకు ఉచిత శిక్ష ణను ఇచ్చి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టామ్ కామ్‌కు అవసరమైన మౌలిక వసతులు, శిక్షకు లు తగిన బడ్జెట్



అందు బాటులో ఉన్నాయని తెలిపారు.సి ఎం ఓవర్సీస్ నుండి 50 శాతం శిక్షణ, వీసాలకు రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. జర్మనీ మాత్రమే కాకుండా ఇజ్రాయెల్, గ్రీస్, జపాన్ వంటి దేశాల్లో కూడా నైపు ణ్యం కలిగిన అభ్యర్థులకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు.జూన్ 03 వ తేదీన జర్మనీ దేశంలోని రాష్ట్ర ముఖ్య మంత్రి 60 మందితో ఇండి యాకు రానున్నారని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో సమా వేశం కానున్నారని తెలి పారు.అలాగే జపాన్ నుండి ఎలిగేషన్ వస్తున్నా రని ఇక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లొ విధి విధానాల పై చర్చించను న్నట్లు తెలిపారు. ఇటీవల తెలంగాణకు చెందిన యువతలో ఒక బృందం ఇజ్రాయెల్‌లో నిర్మాణ రంగానికి సంబంధించిన ఉద్యోగాల కోసం నిర్వహిం చిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిందని వారికి త్వరలోనే ఆకర్షణీయ మైన వేతనాలతో అక్కడ ఉద్యోగాలు కల్పించబడ తాయని పేర్కొన్నారు.
విదేశీ ఉద్యోగాల కోసం ప్రైవేట్ ఏజెన్సీల కంటే టామ్‌కామ్‌ను ఆశ్రయిం చాలని విద్యావంతులైన యువతకు మంత్రి సూచిం చారు. ఉద్యోగ అవకా శాలు నిర్ధారించిన తర్వా త మాత్రమే టామ్‌కామ్ అభ్యర్థులను విదేశాలకు పంపుతుందని ఆయన స్పష్టం చేశారు. జర్మన్ భాషపై పట్టు సాధిస్తే జర్మనీలో విద్యార్హతలు ఏవైనా వారి నైపుణ్యాన్ని బట్టి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, అందుకోసం టామ్‌కామ్ ప్రత్యేక జర్మన్ భాషా శిక్షణను కూడా అందిస్తున్నదని తెలిపారు.ఈ సందర్బంగా జర్మనీ ఉద్యోగ అవకాశాల పై ఆసక్తి కలిగిన అప్రెంటిషిప్ విద్యార్థులతో ముఖా ముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమం లొ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జి ఎం రాధాకృష్ణ, తహసీ ల్దార్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సేవకులకు ఘన సత్కారం

**ఎల్లారెడ్డి మే 13 తెలంగాణ వాణి ప్రతినిధి**
"జై జవాన్, జై కిసాన్ నినాదాలతో మర్మరోగిన తాడ్కోల్ గ్రామ పంచాయతీ" రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, ఆరుగాలం కష్ట పడే రైతు లాభాపేక్ష లేకుండా పంటలు పండించి దేశానికి కడుపు నింపుతుందని తాడ్కోల్ గ్రామ సర్పంచ్ అందే రమేష్ అన్నారు. బుధవారం నాడు టీ ఎం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాడ్కోల్ గ్రామానికి చెందిన సైన్యం లో సేవలు అందిస్తున్న బండ హరిచరణ్ రెడ్డి కి, గ్రామానికి చెందిన కౌలు రైతు పుట్టి గంగారాం ల కు సత్కార కార్యక్రమం లో సర్పంచ్ మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టె రైతులకు సేంద్రియ ఎరువులతో పంటలు పండించేలా వ్యసాయ నిపుణులు తగు సలహాలు ఇస్తూ ఉండాలని సర్పంచ్ రమేష్ సూచించారు. బుడ్మి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు గంగుల గంగారాం మాట్లాడుతు దేశం లో ప్రజలు సంతోషాలతో ఉన్నారంటే సరిహద్దు లో రాత్రనాక పగలనక గస్తీ కాచే సైనికులతో నని, మనం కడునిండా అన్నం తింటున్నా మంటే ఏడాది పొడువునా రైతు పంట పండించి మన ఆకలి తీరస్తున్నాడని అన్నారు.వీరిద్దరిని గుర్తించి ఉమ్మడి జిల్లా లో టీ ఎం ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు టీ వీరేశం ను చైర్మన్ గంగారాం



అభినందించారు. మాజీ బుడ్మి సహకార సంఘం చైర్మన్ పోతుల బోగుడ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రాంతం నుండి యువత సైన్యం లో చేరడానికి మన అందరం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆరోగ్య కరమైన సమాజం కోసం మనందరం ఆర్గానిక్ పంటలకు మొగ్గుచుపాలని బుడ్మి సోసైటీ మాజీ చైర్మన్, న్యాయవాది ఎం భూషణ్ రెడ్డి అన్నారు. తాను కూడా ఆర్గానిక్ పంటలు పండించ చడానికి కొంత కాలం ప్రయత్నం చేశానని అన్నారు. దేశానికి వెన్నెముక లు గా భావించి సైనికులకు వందనం -రైతులకు నీరాజనము కార్యక్రమం చేపట్టమని టీ ఎం ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు టీ వీరేశం అన్నారు. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో 84మంది సైనికులు, రైతులకు సత్కరించుకున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గంగుల గంగారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, పి. గోపాల్ రెడ్డి, మాజీ చైర్మన్, షేక్ సాజీద్ ఉప సర్పంచ్, పెద్దాపురం వెంకట్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్, మాశెట్టి రాఘవేందర్, బాన్సువాడ వ్యాపారవేత్త ,బొప్పిడి రాజారెడ్డి రైతుబంధు అధ్యక్షులు అల్లి జగన్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, బొప్పిడి భూమరెడ్డి వార్డు సభ్యులు. బాన్సువాడ నుండి గౌరీశెట్టి అంజయ్య. వీరభద్ర సత్యనారాయణ, గ్రామ యువత గ్రామ పెద్దలు చాలామంది తదితరులు హాజరైనారు. సైనికుని తండ్రి సంగారెడ్డి మాట్లాడుతూ తమ పిల్లలు దేశ రక్షణలో ఉండడం సంతోషమని వీరిని సన్మానించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. సైనికులు ,రైతులు దేశానికి రెండు కళ్ళ లాంటి వారని , వీరిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది...

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు ముందుకు రావాలి

- పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయండి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, మే:13(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి గ్రామ, పట్టణ ప్రజాప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'విద్యా వారోత్సవాల' అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, విద్యా శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధుల సమిష్టి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామం, వార్డులోని పాఠశాలలను తరచూ సందర్శిస్తూ మౌలిక



సదుపాయాలు, బోధన ప్రమాణాలు, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతలు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, అలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో జిల్లా పురోగతి సాధించడం సంతోషకరమని పేర్కొంటూ, భవిష్యత్తులో నిర్మల్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జిల్లా అధికారులు కలెక్టర్ భవేశ్ మిశ్రాను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, సీపీఓ జీవరత్నం, వివిధ మండలాల ఎంఈఓలు, సర్ప ంచ్‌లు, కౌన్సిలర్‌లు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- తూకం వేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల: మే 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. జిల్లాలోని సారంగాపూర్ మండల కేంద్రం, రేచ పెల్లి, లచ్చ నాయక్ తాండ మరియు నాగునూర్ గ్రామాల్లో పాక్స్, ఐకెపి, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం,



నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో, జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అన్నారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డీఆర్డీఓ రఘువరన్, సారంగాపూర్ మండల తహసిల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక

- హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్..
- ముగ్గురు సభ్యుల ప్రమాణ స్వీకారం

**హుస్నాబాద్,మే 13తెలంగాణ వాణి ప్రతినిది**
హుస్నాబాద్ మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఉత్సాహంగా సాగింది. ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎక్స్ అఫీషియో సభ్యునిగా హాజరయ్యారు.మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ పర్యవేక్షణలో నిర్వహించిన ఓటింగ్ ప్రక్రియలో జనరల్ కేటగిరీ నుంచి పున్న లావణ్య, భూక్యా సరోజన ఎన్నికవగా, మైనార్టీ విభాగం నుంచి మహమ్మద్ హసన్ లాల్ కో ఆప్షన్ సభ్యుడిగా ఎన్నికయ్యారు.అనంతరం ఎన్నికైన ముగ్గురు సభ్యులతో కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా, ఒక



కో ఆప్షన్ సభ్యుని విషయంలో కౌన్సిలర్ల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతో ఆ ఒక్క స్థానాన్ని ప్రస్తుతం పెండింగ్‌లో ఉంచారు.అందరి మధ్య ఏకాభిప్రాయం కుదిరిన తర్వాతే ఆ స్థానాన్ని భర్తీ చేస్తామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికైన సభ్యులను మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సభ్యులు హుస్నాబాద్ పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని, ఇందుకు అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, అవి పూర్తయితేనే కొత్త ఇళ్లు మంజూరు చేసేందుకు అవకాశం ఉంటుందని అధికారులను, కౌన్సిలర్లను ఆదేశించారు.కౌన్సిలర్లందరితో సమన్వయం చేసుకుంటూ మున్సిపాలిటీకి మంచి పేరు వచ్చేలా ఒకే గొంతుకతో పనిచేయాలని సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



**జగిత్యాల: మే 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన పోతుగంటి లక్ష్మీ శ్రీనివాస్ ల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, సర్పంచ్ నక్క హరీశ్, ఉప సర్పంచ్ ముద్దం మల్లేశం, నాయకులు నాగిరెడ్డి గంగారెడ్డి, ఆరే రవి,లక్కడి రంజిత్,పొగళ్ల మధు,రేవంత్ రెడ్డి, నక్క సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, బీర్ల చిత్రపటానికి పాలాభిషేకం రైతులు



**రాజాపేట మే 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎన్డిడీబి తో మదర్ డైరీ ఒప్పందం కుదర్చడంలో కీలక పాత్ర పోషించి రైతులకు రూపాయలు 10 కోట్లు బకాయి డబ్బులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి సహకారంతో అందించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు కృతజ్ఞతలు తెలుపుతూ బుధవారం రోజు రాజపేట పాడి రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలతో అభిషేకం చేశారు. రాజాపేట పాల సొసైటీ కేంద్రం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వాకిటి శ్రీహరి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లకు కృతజ్ఞతలు చెబుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మదర్ డైరీ పాడి రైతులు రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఉప సర్పంచ్ నమిల కేదారి గౌడ్, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, డాక్టర్ చింతల రవికుమార్, రేగు సిద్ధులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. మండలంలోని బూరుగుపల్లి, సోమవారం ఇతర గ్రామాలలో పాడి రైతులు పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లకి సేవ కార్యక్రమంలో చిన్నారి బిందుశ్రీ నృత్యం





**రాజాపేట మే 13 :(తెలంగాణ వాణిప్రతినిధి)**
రాజాపేట మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మంగళవారం రోజు రాత్రి శ్రీ ఆంజనేయ స్వామి వారి పల్లకి సేవ మహోత్సవ కార్యక్రమంలో చిన్నారి బిందు శ్రీ నృత్యం నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి వారి జన్మదినోత్సవ రోజు పురస్కరించుకొని భక్తులు పల్లకి సేవా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్త ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు వైదిక నిర్వాహకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత గ్రామంలో పల్లకి సేవ ప్రారంభించారు. నంగునూరు రాజు రితిక దంపతులు పూజలు చేసిన అనంతరం పల్లకి సేవ ప్రధాన వీధుల గుండా సాగింది. హరే రామ నామ జపంతో పాటు ఆంజనేయ స్వామి వారి నామస్మరణతో పల్లకి సేవ సాగింది. తరువాత తీర్థ ప్రసాద వితరణ అల్పాహార కార్యక్రమం చేపట్టారు. భక్తులను ఆకట్టుకున్న ఆగుళ్ల బిందుశ్రీనిత్యం : శ్రీ ఆంజనేయ స్వామి వారి జన్మదినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి ముగింపు కార్యక్రమంలో భాగంగా చిన్నారి ఆగుళ్ల బిందు శ్రీ భక్తులకు నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ స్వామివారిని కొలుస్తూ పాటల నృత్యం ఎంతో చక్కగా ఉండడంతో పాల్గొన్న ప్రతి ఒక్కరు చప్పట్లతో అభినందించారు. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్



**హసన్ పర్తి మే13(తెలంగాణ వాణి ప్రతినిధి)**
వరంగల్ కమిషనరేట్ పరిధిలోని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎ మహేందర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ రౌడీ షీటర్లకు చట్ట విరుద్ధ కార్యకలాపాలకు,భూ కబ్జాలకు దూరంగా ఉండాలని,సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.అలాగే భవిష్యత్తులో ఎటువంటి నేర కార్య కళాపల్లో పాల్గొనకుండా బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని సూచించారు. యువత చెడు మార్గాలను విడిచి ఉపాధి, కుటుంబ బాధ్యతలపై దృష్టి పెట్టాలని తెలిపారు.నేరాలకు పాల్పడినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గీతంలో పాఠశాల విద్యార్థుల కోసం యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రోగ్రామ్

**పటాన్ చెరు, మే 13, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ) 8 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం మూడు రోజుల యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రోగ్రామ్ (వైఎల్పీ) స్టార్టప్ బూట్ క్యాంపును నిర్వహించనుంది. ఈ కార్యక్రమం అనుభవ పూర్వక, కార్యాచరణ-ఆధారిత అభ్యాసం ద్వారా యువ అభ్యాసకులలో వ్యవస్థాపక ఆలోచనా విధానం, సృజనాత్మకత, నాయకత్వం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో పాల్గొనేవారు ఆరు వేల రూపాయలతో పాటు జీఎస్టీని కూడా చెల్లించాల్సి ఉంటుంది. వైఎల్పీ ఒక ప్రాక్టికల్, పూర్తిగా లీనమయ్యే బ్యూట్ క్యాంపు. ఇది విద్యార్థులకు అవకాశాలను గుర్తించడం, వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేయడం, స్టార్టప్ వ్యవస్థాపకుల వలె పరిష్కారాలను కనుగొనడంలో సహాయపడటం ద్వారా, వారికి వ్యవస్థాపకత యొక్క ప్రాథమిక అంశాలను పరిచయం చేస్తుంది. సాంప్రదాయ తరగతి గది అభ్యాసానికి భిన్నంగా, ఈ కార్యక్రమం బృంద ఆధారితమైన, ముఖాముఖిగా కొనసాగి, ఆచరణాత్మక అనుభవంపై దృష్టి పెడుతుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో వ్యవస్థాపక నైపుణ్యాల ప్రాముఖ్యతను చాటిచెబుతూ, భవిష్యత్ విజయానికి విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, భావ ప్రకటన, దృఢత్వం, ఆవిష్కరణ వంటి లక్షణాలు అత్యవసరం అయ్యాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రారంభ దశలోనే ఆయా నైపుణ్యాలను సమకూర్చి, వారిని ఆత్మవిశ్వాసం కలిగిన నాయకులుగా, మార్పు తీసుకువచ్చే వారిగా తీర్చిదిద్దేలా రూపొందించారు. ఈ మూడు రోజుల బ్యూట్ క్యాంపులో వ్యవస్థాపక మనస్తత్వం, అవకాశాలను గుర్తించడం, డిజైన్ థింకింగ్, వ్యాపార నమూనాలు, వినియోగదారులను అర్థం చేసుకోవడం, స్టార్టప్ ఆలోచనను అభివృద్ధి చేయడం, కథ చెప్పడం, ప్రజెంటేషన్ నైపుణ్యాలు, పిచింగ్ టెక్నిక్ లను వివరించే ఒక క్రమబద్ధమైన పాఠ్య ప్రణాళిక తో సాగనుంది. తొలి రోజున, విద్యార్థులు వ్యవస్థాపక మనస్తత్వం, వాస్తవ ప్రపంచ సమస్యలను గుర్తించడం, డిజైన్ థింకింగ్, బృంద ఏర్పాటు, ఆలోచనల మథనం వంటి అంశాలపై జరిగే సెషన్ల ద్వారా 'వ్యవస్థాపకుడిగా యోచించడం' నేర్చుకుంటారు. 'మీ ఆలోచనను రూపొందించుకోండి' శీర్షికన జరిగే రెండవ రోజు సెషన్, వ్యాపార నమూనాలను అర్థం చేసుకోవడం, వినియోగదారుల అవసరాలు, స్టార్టప్ ఆలోచనలను మెరుగుపరచడం, ఒక సరళమైన స్టార్టప్ కాన్వాస్ ను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది. ఇక మూడవ రోజు, 'ఆత్మవిశ్వాసంతో ఏర్పాటు చేయండి' అనే కార్యక్రమంలో పాల్గొనేవారికి కథ చెప్పడం, ప్రజెంటేషన్ నైపుణ్యాలు, ప్రశ్నలను ఎదుర్కోవడం, 'షార్క్ ట్యాంక్'-శైలి పిచ్ సెషన్లో ఒక ప్యానెల్ ముందు తమ స్టార్టప్ ఆలోచనలను ప్రదర్శించడం వంటి అంశాలలో శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమం ముగిసేనాటికి, ఇందులో పాల్గొనేవారు వ్యవస్థాపక మనస్తత్వం, మెరుగైన విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలు, జట్టు కృషి, సహకార నైపుణ్యాలు, బహిరంగ ప్రసంగంలో ఆత్మవిశ్వాసం, ఇంకా బూట్ క్యాంప్ సమయంలో అభివృద్ధి చేసిన ఒక క్రమబద్ధమైన స్టార్టప్ ఆలోచనను పొందుతారు. అలాగే దీనిని విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులు గీతం వీడీసీ ని నుంచి ఒక ధ్రువీకరణ పత్రాన్ని కూడా అందుకుంటారు. స్టార్టప్ లు, ఆవిష్కరణలు, వ్యాపారం, సృజనాత్మక సమస్య పరిష్కారం, నాయకత్వం, భావప్రకటనా నైపుణ్యాలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుంది. అంతే కాకుండా, ఇది యువ అభ్యాసకులకు విశ్వవిద్యాలయ ప్రాంగణ జీవితంపై విలువైన అవగాహనను, గీతం వీడీసీతో అనుబంధం ఉన్న నిపుణుల నుంచి మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. మరిన్ని వివరాల కోసం వీడీసీ ఉప సంచాలకుడు మహేష్ వారియర్ ०91 9036217587ను, లేదా ఎఝుతీఅవతీఏవ్రత్ఝువి.వంబ కు ఈ-మెయిల్ చేయడం ద్వారా గానీ సంప్రదించవచ్చు

# బడిబాటను విజయ వంతం చేయండి

- ప్రజా ప్రతినిధులు, అధికారులకు జిల్లా డి ఈ ఓ పిలుపు
- పటాన్ చెరు లో ముగిసిన ఒక రోజు వర్క్ షాప్

**పటాన్ చెరు, మే 13, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
నేటి నుండి ప్రారంభం కానున్న ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని అన్ని వర్గాల వాళ్లు కలసి విజయ వంతం చేయాలని సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్ ల తో స్థానిక ఎం పీ పీ సమావేశ మందిరం లో ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. 13 నుండి 19 వరకు అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుందనీ డి ఈ ఓ వై వెంకటేశ్వర్లు తెలిపారు. దీని.ప్రధాన ఉద్దేశ్యం పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం అన్నారు. అలాగే 100% నమోదు సాధించడం కూడా ముఖ్య మని చెప్పారు. కార్యక్రమ ప్రధాన లక్ష్యాలను డి ఈ ఓ వివరించారు. ప్రతి నివాస ప్రాంతంలో పాఠశాల వయస్సు గల పిల్లలను గుర్తించడం. మని అన్నారు. అలాగే సమీప పాఠశాలలో వారిని చేర్పించడం. కూడా చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సభ్యులను భాగస్వామ్యం చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాల నుండి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు చేర్పించాలన్నారు విలేజీ ఎడ్యుకేషన్ రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు అడ్మిషన్ రిజిస్టర్, పెన్ నంబర్ లతో కూడిన





వివరాలు వెంట వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. 5వ తరగతి నుండి 6 వ తరగతికి, 7 నుండి 8 వ తరగతికి సాఫీ మార్పిడి కల్పించడం. కూడా చేయాలన్నారు. చదువు మధ్యలో అవకుండా బాలిక విద్యాను ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేక అవసరాల పిల్లల ను గుర్తించి వారికి తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. అందరికి ఆర్ టీ ఈ చట్టంపై అవగాహన కల్పించాలన్నారు.తల్లిదండ్రుల పాత్రను బలోపేతం చేయడం ద్వారా విద్యా వ్యవస్థ ను మరింత బలోపేతం చేయాలని డీ ఈ ఓ సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల జరిగిన మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ తరగతులు, ా× ఆధారిత అభ్యాసం, ఖీూచీ, డిజిటల్ లిటరసీ వంటి అంశాలను ప్రజలకు తెలియజేయడం వంటివి ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. 5० వయస్సు పిల్లల జాబితా తయారు చేయాలన్నారు. గత మూడు సంవత్సరాల నమోదు ధోరణులను విశ్లేషించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గురువారం తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలన్నారు. పాఠశాల పరిశుభ్రత, మరమ్మతులు, తాగునీరు, మరుగుదొడ్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను విస్తృత ప్రచారం చేయడం ద్వారా ప్రైవేట్ బెడద ను నివారించ వచ్చన్నారు.గత సంవత్సరంతో పోల్చితే కనీసం 10% నమోదు పెంపు సాధించాలన్నారు. డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొని, బడి బయట ఉండే పిల్లలను గుర్తించి వారిని వారి వయస్సు కు అనుగుణంగా వివిధ తరగతుల లో చేర్పించాలని డీ ఈ ఓ అన్నారు. ఈ సమావేశంలో పటాన్ చెరు, జిన్నారం, అమీన్ పూర్, రామ చంద్ర పురం, గుమ్మడి దల మండలాల విద్యా శాఖ అధికారులు, నాగేశ్వర్ నాయక్, సుధాకర్, విజయ్ కుమార్, రాములు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ లు, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం ఘోర వైఫల్యం

**వనపర్తి : మే 13, ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం ఘోర వైఫల్యానికి ప్రధాని నరేంద్ర మోదీ నైతిక బాధ్యత వహించాలి అని తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్ర ఆందోళన వ్యక్త పరిచారు . నీట్, యుజీ 2026 ప్రశ్నాపత్రం మళ్లీ లీక్



కావడం దేశ విద్యా వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని పూర్తిగా దెబ్బతీసింది అని అన్నారు. మొన్న గుజరాత్, నిన్న బీహార్, నేడు రాజస్థాన్ ఇలా వరుసగా బీజేపీ పాలిత రాష్ట్రాలలో పేపర్లు లీక్ వ్యవహారాల్లో బయటపడటం యాదృచ్ఛికం కాదు. దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఇది స్పష్టం చేస్తోంది అని అన్నారు. పరీక్షకు 48 గంటల ముందే 122 ప్రశ్నలు బయటకు వచ్చాయనే ఆరోపణలు అత్యంత ఆందోళనకరం. ప్రశ్నాపత్రాల భద్రతను కాపాడాల్సిన ఎన్టీఏ పూర్తిగా విఫల మైందని అనడానికి ఈ ఘటన రుజువు చేస్తోంది అని తెలిపారు. లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాల పాటు కష్టపడి సిద్ధమవుతుంటే, కేంద్ర ప్రభుత్వం మాత్రం వారి భవిష్యత్తును నిర్లక్ష్యానికి గురి చేస్తోంది.దేశ వ్యాప్తంగా కోట్లాది తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల కోసం ఆర్థిక, మానసిక ఒత్తిడిని భరిస్తున్నారు అని అన్నారు. ఇలాంటి సమయంలో పేపర్ లీకులు, పరీక్షల రద్దులు, పునఃపరీక్షలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. పరీక్ష రాయండి -- పేపర్ లీక్ అయితే మళ్లీ రాయండి అనే పరిస్థితిని దేశ యువతపై బలవంతంగా మోపడం అన్యాయం అని,11 ఏళ్ల బీజేపీ పాలనలో పేపర్ లీకులు సాధారణ ఘటనలుగా మారిపోయాయి అని ఆరోపించారు. ఉద్యోగ నియామక పరీక్షల నుంచి ప్రవేశ పరీక్షల వరకు ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యం మాత్రమే కనిపిస్తున్నాయి అని అన్నారు.నీట్ ప్రశ్నాపత్రం మళ్లీ లీక్ కావడంపై ప్రధాని నరేంద్రమోడీ నైతిక బాధ్యత వహించి దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం వెంటనే పారదర్శక దర్యాప్తు చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే వ్యవస్థను దేశ ప్రజలు ఇక సహించరు అని ఆదిత్య రెడ్డి అన్నారు.

## విద్యతోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుంది:సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్:మే 13(తెలంగాణ వాణి ప్రతినిది)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో కరీంనగర్ అర్బన్,కరీంనగ ర్ రూరల్,కొత్తపల్లి మండలా లకు సంబంధించిన కార్పొరే టర్లకు,సర్పంచు లకు ఒకరోజు కార్యశాలను స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్య కోసం అధిక నిధులు వెచ్చిస్తుందని విద్యా భివృద్ధి కోసం వినూత్నమైన కార్యక్రమాలను చేపడుతుంద ని పేర్కొన్నారు.ఏ దేశమైనా మౌలికంగా అభివృద్ధి చెందా లంటే విద్యాపరంగా అభివృద్ధి పథంలో పయనించాలని విద్యాభివృద్ధి జరిగితేనే దేశాభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు.ఈ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఉచిత నోటు పుస్తకాలను,పాఠ్య పుస్తకాలను,వర్క్ బుక్కులను ఇవ్వడంతో పాటు పిల్లలు ఉదయమే అల్పాహారం తీసుకోకుండా పాఠశాలకు వెళ్తే చెప్పే పాఠాలు సరిగా అర్థం కాకుండా ఉండే ప్రమా దం ఉందని వచ్చే విద్యా సంవత్సరం నుండి అల్పా హార పథకం కూడా ప్రవేశపె డుతుందని వారు పేర్కొ న్నారు.పాఠశాల విద్యకు అవసరమైన ఎన్నో మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చుతుందని ఇందు లో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య కోసం ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు చేసి ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఏర్పాటు చేయడం, తెలంగాణ పబ్లిక్ స్కూల్ పేరుతో ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఒకే ఆవరణలో పాఠశాల నిర్మా ణం చేపట్టడం జరుగుతుంద ని తెలిపారు.విద్యార్థులకు స్కూల్ కిట్ తో




పాటు వివిధ రకాలైన సదుపాయాలు,స్టెమ్ లాంటి ఎన్నో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందించే కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. కాబట్టి ఈ విషయాల మీద సర్పంచులు కార్పొరేటర్లు అవగాహన కల్పించుకొని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చేయూతనం దించుటకు ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కుందారపు మహేశ్వర్,డైట్ ప్రిన్సిపాల్ మరియు ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లా విద్యాశాఖ శ్రీ రామ్ మొండ య్య,మండల విద్యాదికా రులు ఆనందం,బద్రయ్య, వాసవి,సిడిపిఓ,జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి,జి సి డి ఓ ఉమ, ఆర్ పిలు గాజుల రవీందర్ కేఎస్ అనంతాచార్య,ఖాజా మంజూరలి,ఈ మూడు మండలాల సర్పంచులు కార్పొరేటర్లు,తదితరులు పాల్గొన్నారు.

# అర్హత లేని రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలి: ఆర్టీఐ దరఖాస్తు.!

**రాజపేట , మే 13:(తెలంగాణ వాణి ప్రతినిధి)**
రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎం. సత్యనారాయణ అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం ఆర్ టి ఐ కింద అధికారులను ఆశ్రయించారు. గతంలో కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు డీలర్‌పై చేపట్టిన విచారణ నివేదికను వెల్లడించలేదని ఆయన పేర్కొన్నారు. రఘునాథపురం రేషన్ షాప్ (నెం. 4412016) డీలర్ బిజ్జాల సత్యలక్ష్మి పదేళ్ల క్రితమే రెండో వివాహం చేసుకుని వేరే గ్రామానికి వెళ్లారని, స్థానిక నివాసి కాకపోయినప్పటికీ ఆమెను డీలర్‌గా కొనసాగించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమె సోదరులను నామినీలుగా చూపిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఆర్‌ఐ నివేదిక నకలుతో పాటు,సదరు డీలర్ అర్హతలు, లైసెన్స్ వివరాలను ధ్రువీకరించి ఇవ్వాలని ఎమ్మార్వోను కోరారు.అలాగే సదరు డీలర్‌పై ఇప్పటి వరకు తీసుకున్న చట్టపరమైన చర్యల వివరాలను వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

- రైతులు ఆందోళన చెందవద్దు:అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి
- వెలిచాల ధాన్యం కొనుగోలు సందర్శన



**కరీంనగర్/రామడుగు:మే 13 (తెలంగాణ వాణి)**
ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న అని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం రామడుగు మండలం వెలిచాల గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాల ని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ,రైతులకు అందుతున్న సేవలు, సహకా ర సంఘం పనితీరును ఆయ న స్వయంగా పరిశీలించా రు.ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల్లో పారదర్శ కత పాటిస్తూ రైతులకు వేగవంతమైన సేవలు అందిం చాలని అధికారులను ఆదేశిం చారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కొనుగోలు చేసి,మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.స్థానిక రైతుల తో మాట్లాడిన అదనపు కలెక్టర్,ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తోందని,ప్రతి గింజను కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నా రు.రైతులు ఎలాంటి ఆందో ళన చెందవద్దని ధైర్యం చెప్పారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నర్సింగరావు,రామడుగు తహసీల్దార్ రాజేశ్వరి, సహకార సంఘం ప్రతినిధు లు,వ్యవసాయ శాఖ అధికారులు,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్

- గర్భిణీలు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ
- వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి
- జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**జమ్మికుంట: మే 13 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వాసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని,వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు,ఒపీ,ఐపి తదితర రిజిస్టర్లను పరిశీలించారు. వైద్య సిబ్బంది వివరాలు, ఖాళీల సంఖ్య,చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య రోజువారి ఐపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్,డ్రెస్సింగ్ రూమ్,మహి ళా,పురుషుల వార్డులు పరిశీలించారు.రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడు తూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మానవీ యత చూపాలని అన్నారు. వారికి మెరుగైన వైద్య సేవ ఆడించాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు,బాలిం తల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా టీకాలు తీసుకునేలా చూడాలని, సాధారణ ప్రసవాలకు వారిని మానసికంగా సంసిద్ధం చేయాలని అన్నారు. ఆస్పత్రిలో ఉన్న అన్ని సౌకర్యాలు, వసతులను వినియోగించా లని ఆదేశించారు. ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది వివరాలు ఇవ్వాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి అవసరమైన రక్షణ కవచాలు అందిం చాలని ఆదేశించారు.అన్ని రకాల మందులు ఉండాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ వెంకటరెడ్డి, మెడికల్ ఆఫీసర్ సంపత్ రెడ్డి ఉన్నారు.

## నేడు కన్నాయిగూడెం మండలంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

**--- జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు**



**కన్నాయిగూడెం,మే13(తెలంగాణ వాణి);**
ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ మైదానంలో ఉదయం 8గంటలకు,ముప్పనపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఉదయం 10గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమక్షంలో కన్నాయిగూడెం మండలంలోని లక్ష్మీపురం,ముప్పనపల్లి గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు,ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# గ్రామ నాయకత్వం నుంచి విద్యా నాయకత్వం వైపు

- చొప్పదండి నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సర్పంచుల ఐక్య సంకల్పం
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- విద్యా వారోత్సవాలు

**చొప్పదండి మే 13 (తెలంగాణ వాణి)**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 11 మే నుండి 17 మే 2026 వరకు నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో భాగంగా, సర్పంచుల కోసం ప్రత్యేక వర్క్‌షాప్‌ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏ సి ఎల్ బి ఌ డిఈఓ కరీంనగర్ డా.అశ్విని తనాజీ వాఖడే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగా ణ పబ్లిక్ స్కూల్స్ పాఠశాలల్లో అల్పాహార పథకం,విద్యార్థు లకు 24 అంశాల కిట్ పంపిణీ,డిజిటల్ లెర్నింగ్, ప్రిపరేటరీ స్కూల్స్ వంటి ప్రభుత్వ విద్యా కార్యక్రమా లపై సర్పంచులు మరియు ప్రజాప్రతినిధులకు అవగాహ న కల్పించారు.గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపే తానికి సర్పంచులు చురుకైన పాత్ర పోషించాలని ఆమె కోరారు.తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదివి అనంతరం ఐఏఎస్ అధికా రిగా ఎదిగానని తెలియ జేస్తూ,ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె ప్రేరణాత్మకం గా పిలుపునిచ్చారు.వడ్లూరి సరిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ల్యాబ్‌లు,డిజిటల్ విద్యా సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి మున్సి పాలిటీ




కట్టుబడి ఉందని తెలిపారు.వి.నర్సింగా రావు మాట్లాడు తూ "మన బడి మన బాధ్య తతోనే అభివృద్ధి చెందుతుం ది"అని అన్నారు.అజయ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల తరహాలో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా వార్షికోత్సవాలను నిర్వహిం చాలని,ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ పాఠశాలల కార్యక్ర మాలను ప్రోత్సహించాలని సూచించారు. జ్యోతి స్వాగతోపన్యాసం చేస్తూ విద్యా అభివృద్ధిలో సమాజ భాగస్వామ్య ప్రాముఖ్యతను వివరించారు.ప్లానింగ్ కోఆర్డినేటర్ మిలుకూ రి శ్రీనివాస్ ప్రభుత్వ నూతన విద్యా పథకాలు మరియు సంస్కరణలపై సవివరంగా వివరించారు.రంగనాథ శర్మ కరీంనగర్ జిల్లా విద్యా నివేదికను సమర్పించ గా,గంగాధర ఎంఈఓ బడిబా ట కార్యక్రమ విజయాలు కొన సాగుతున్న విద్యా కార్యక్రమాలను వివరించారు.ఎంఈఓ ఏనుగు ప్రభాకర్ రావు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలు,బోధనా వాతావరణం,డిజిటల్ తరగతి గదులు మరియు నాణ్యమైన బోధన విధానా లను చూపిస్తూ ప్రేరణాత్మక వీడియో ప్రదర్శన నిర్వహిం చారు.కొండాయిపల్లి సర్పంచ్ వినయ్ మాట్లాడుతూ తమ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఒకప్పుడు కేవలం 17 మంది విద్యార్థులు మాత్రమే ఉండ గా,సమిష్టి కృషితో ఆ సంఖ్య ను 85కి పెంచామని తెలిపా రు.ఈ విద్యా సంవత్సరంలో 120 మంది విద్యార్థుల నమో దు లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.ఈ వర్క్‌షాప్‌లో చొప్పదండి నియోజకవర్గంలోని పాఠశాల లు,అందుబాటులో ఉన్న సదుపా యాలు, మౌలిక వసతులు,2025--26 విద్యా సంవత్సరంలోని ప్రస్తుత నమోదు వివరాలు మరియు 2026--27 సంవత్సరానికి లక్ష్య నమోదు వివరాలను పాల్గొన్న వారికి వివరించారు.మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ, సీడీపీఓ,సర్పంచు లు,కౌన్సిలర్లు,ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యా యులు,మహిళా సంఘాల సభ్యులు మరియు విద్యా శాఖ అధికారులు కార్యక్ర మంలో చురుకుగా పాల్గొన్నారు. కార్యక్ర మం ముగింపులో విద్యాశాఖ తరఫున వడ్లూరి సరితను ఘనంగా సన్మానిం చారు.ఈ వర్క్‌షాప్ విజయ వంతంగా నిర్వహించినందు కు పాల్గొన్న వారందరూ అభినందిస్తూ,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# ధాన్యం త్వరితగతిన దింపుకోవాలి

- ఎలాంటి కొర్రీలు పెట్టొద్దు
- మరింతమంది హమాలీలు, మరిన్ని వాహనాలు వాడండి
- రైస్ మిల్లులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**తిమ్మాపూర్/ సైదాపూర్:మే 13(తెలంగాణ వాణి)**
సేకరించిన ధాన్యం రైస్ మిల్లులలో త్వరితగతిన దింపుకోవాలని,తద్వారా కొనుగోళ్ల వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం రేణిగుంట పరిధిలోగల శ్రీ సాయి శ్రీనివాస,ఆర్.కే రైస్ మిల్లులను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు రవాణా అయిన ధాన్యం అన్ లోడింగ్ విధానాన్ని పరిశీలించారు. సంబంధిత మిల్లులకు కేటాయించిన ధాన్యం, ఇప్పటివరకు ఈ మిల్లులకు చేరిన ధాన్యం తదితర వివరాలను పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిల్లర్ తో మాట్లాడుతూ దిగుమతి ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. మిల్లుల్లో ధాన్యం త్వరితగతిన దింపుకోవడం ద్వారా మొత్తం కొనుగోలు వేగం పెరుగుతుందని తెలిపారు మిల్లర్లు, రవాణాదారులు,కొనుగోలు కేంద్రాల సిబ్బంది సమన్వయంతో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. మరింతమంది హమాలీలను, వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అన్ లోడింగ్ విషయంలో బిల్లు యజమానులు కొర్రీలు విధించరాదని హెచ్చరించారు. సమస్యలను అధికారులకు తెలియజేయాలని, వెనువెంటనే పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ మహేశ్వర్, పౌర సరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల వేగం పెంచాలి కొనుగోలు కేంద్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్‌వి.సైదాపూర్ : మొక్కజొన్న కొనుగోళ్లలోనూ వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. సైదాపూర్ మండలంలోని వెన్ కెపల్లి లోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని,దుద్దెనపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. సెంటర్ ఇన్చార్జిలతో మాట్లాడి ఇప్పటివరకు కేంద్రాలకు వచ్చిన ధాన్యం, తూకం వేసిన,మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగారు. టార్పాలిన్లు,రవాణా వాహనాలు, హమాలీల గురించి ప్రశ్నించారు. రైతులకు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు .సెంటర్ ఇన్చార్జీలు ఉన్నత అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. హమాలి రవాణా సమస్యలను అధికమించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు,పోలీస్ రెవెన్యూ అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలని సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# స్వచ్ఛభారత్ అర్బన్ 2.0లో తడి, పొడి చెత్తను క్రమం తప్పకుండా సేకరించాలి

**కలెక్టర్ కె. హరిత**

**ఆసిఫాబాద్, మే 13 (తెలంగాణ వాణి)**
స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ 2.0లో భాగంగా జిల్లాలోని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో తడి చెత్త, పొడి చెత్తను క్రమం తప్పకుండా సేకరించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో న్యూఢిల్లీ నుంచి కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ శాఖల అడిషనల్ డైరెక్టర్ డా. అమిత్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మర్మాట్‌తో కలిసి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో తప్పనిసరిగా ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తను సేకరించాలని సూచించారు. ఆ దిశగా పంచాయతీ, మున్సిపాలిటీ




అధికారులు దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యంపై ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. వచ్చే వర్షాకాలం ప్రారంభానికి ముందే మురుగు కాలువల్లో ఉన్న చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా




గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మి నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, డివిజనల్ పంచాయతీ అధికారులు ఉమర్ హుస్సేన్, హరి కిరణ్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు తోడ్పాటును అందించాలి.

- నాణ్యమైన విద్య ప్రమాణాలకు చిరునామగా ప్రభుత్వ పాఠశాలలు.
- అభివృద్ధి పనులు,ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిరంతరాయంగా శ్రమిస్తూ లక్ష్యాలను పూర్తి చేయాలి.
- జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు.

**ములుగు,మే13(తెలంగాణ వాణి)**
:ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు తోడ్పాటును అందించాలని, నాణ్యమైన విద్య ప్రమాణాలకు చిరునామగా ప్రభుత్వ పాఠశాలలు నిలుస్తున్నాయని,అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిరంత రాయంగా కృషి చేస్తూ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు అన్నారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక విద్య వారోత్సవాల సంద ర్భంగా జిల్లాలోని సర్పంచులు,మున్సిపల్ కౌన్సిలర్లకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాల విద్యా కార్యక్రమాల పై విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక్క రోజు శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర గేయాలపనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలని,విద్య ప్రమాణాలు పెంపొందిం చడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గూర్చి గ్రామాలలో,మున్సిపాలిటీ పరిధిలో విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ పాఠశాల లో 100 శాతం విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలన్నారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తం గా ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి అన్ని జిల్లాలకు ఆదర్శంగా నిలవడం గర్వకారణంగా ఉందని తెలిపారు. సమాజ నిర్మాణంలో బలమైన పునాది వేయడానికి పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయని,రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన బోధన,మెరుగైన మౌలిక వసతులు, డిజిటల్ లెర్నింగ్,విద్యార్థుల సంక్షేమం,సమాజ భాగస్వామ్యం ద్వారా



ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి పలు చారిత్రాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలకు సహాయ సహకారాలు అందించడం ద్వారా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని,ప్రభుత్వ విద్యపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం పెరుగుతుంద న్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, బడిబాట కార్యక్రమం, డిజిటల్ మౌలిక వసతులు, డిజిటల్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత అభ్యాస కార్యక్ర ామాలు, ప్రత్యేక యంగ్ ఇండియా ఇన్స్టిట్యూషన్స్ ఆఫ్ ఎక్సెలెన్స్ పాఠశాలలు, మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకం, ఫ్రీ ప్రైమరీ విద్యా విస్తరణ, బాలికల విద్యను బలోపేతం చేయడానికి కేజీబీవీ పాఠశాలలు, పాఠశాలల నిర్వహణలో పారదర్శకత బాధ్యత వ్యవస్థ నిర్మించడానికి ఎఫ్ ఆర్ ఎస్ సిస్టం వంటి పలు అభ్యర్థి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# వైభవంగా దేవాలయ చైర్మన్ కుమార్తె వివాహం

**వనపర్తి , మే 13, (తెలంగాణ వాణి ప్రతినిధి )**
నాగర్ కర్నూల్ జిల్లా నాయనిపల్లి మైసమ్మ దేవాలయ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ కుమార్తె వివాహం బుధవారం వైభవంగా జరిగింది. వనపర్తి జిల్లా కేంద్రంలో కళ్యాణ్ సాయి గార్డెన్స్ లో జరిగిన వివాహా కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుందేళ్ళ అర్జున్ యాదవ్, కార్వాన్ కార్పొరేటర్ మందగిరి స్వామి యాదవ్ , శ్లోక విద్యా సంస్థల చైర్మన్ గాలయ్య,జిల్లా స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వర అంత్యపుష్కరాలకు రాష్ట్ర మంత్రులకు ఆహ్వానం



**మహదేవపూర్ మే 13 తెలంగాణ వాణి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో సరస్వతి అంత్య పుష్కరాలు జరగనుంన్నాయి. మే 21 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు 12 రోజులపాటు సరస్వతి నది అంత్య పుష్కరాలు జరుగుతాయి ప్రభుత్వ అధికార యంత్రాంగం మే 21 తేదీ లోపు పనులు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగానే రాబోవు సరస్వతి నది అంత్య పుష్కరాల ఆహ్వాన పత్రికను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మరియు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుకు ఆహ్వాన పత్రికను దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మరియు దేవాదాయ శాఖ కమీషనర్ ఎం. హనుమంతరావుకు హైదరాబాద్ వారి కార్యాలయంలో పుష్కరాల ఆహ్వాన పత్రికను అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ జె సి రామకృష్ణ రావు కాళేశ్వరం దేవస్థాన చైర్మన్ మోహన్ శర్మ ఆలయ ఈ ఓ మహేష్ ఉప ప్రధాన అర్చకులు ఫనీంద్ర శర్మ పాల్గొన్నారు.

## నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్రం వైఫల్యం

**-- ఎన్.టి.ఏ రద్దు చేయాలి టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష**

**వనపర్తి , మే 13, (తెలంగాణ వాణి ప్రతినిధి)**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నీట్ పరీక్ష గత 22 లక్షల మంది విద్యార్థుల కలలను చిన్నాభిన్నం చేస్తోందని, పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడంలో విఫలమవుతూ వరుస పేపర్ లీకేజీలకు కారణమవుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) ను తక్షణమే రద్దు చేసి, పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మే 3న దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలో జరిగిన లీకేజీల కారణంగా రాత్రింబవళ్లు కష్టపడి చదివిన లక్షలాది మంది విద్యార్థుల శ్రమ వృథా అయిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పరీక్షల నిర్వహణపై రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి, మొత్తం వ్యవస్థను ఎన్.టి.ఏ చేతుల్లో పెట్టడంతో పారదర్శకత పూర్తిగా దెబ్బతిందని, ఫలితంగా వరుసగా పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని విమర్శించారు. గతంలో 2024లో జరిగిన నీట్, నెట్ పరీక్షల పేపర్ లీకుల కారణంగా దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సంస్కరణలు చేపట్టకుండా మళ్లీ అదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని తెలిపారు. తక్షణమే నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర న్యాయ విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లీకేజీల వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్.టి.ఏ ను రద్దు చేసి, ప్రవేశ పరీక్షల నిర్వహణ అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## పాఠశాలల పర్యవేక్షణ మీ బాధ్యత: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



హుజూరాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యావ్యవస్థ బలోపేతానికి స్థానిక ప్రజాప్రతినిధులు నడుం బిగించాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హుజూరాబాద్ క్లబ్‌లో నియోజకవర్గ స్థాయి సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లకు నిర్వహించిన ప్రత్యేక ఎడ్యుకేషన్ వర్క్‌షాప్‌నకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం కేవలం ఉపాధ్యాయుల బాధ్యత మాత్రమే కాదని, అది సమిష్టి బాధ్యతని స్పష్టం చేశారు. సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు తమ పరిధిలోని పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి, అక్కడి మౌలిక వసతులపై నివేదికలు రూపొందించాలన్నారు.

ప్రతి విద్యార్థికి కనీస సామర్థ్యాలు అబ్బేలా ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలని, పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి కనీస వసతుల కల్పనలో ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు గ్రామీణ స్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్దేశించుకున్న లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలన్నారు. ?"గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, హుజూరాబాద్ నియోజకవర్గంలోని పాఠశాలలను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులతో పాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## దొంగల బీభత్సం.. తాళం వేసిన ఇంట్లో చోరీ!

, గంగాధర: మండలంలోని పెండలోనిపల్లి (ముప్పిడి నర్సింహులపల్లి అనుబంధ గ్రామం)లో దొంగలు హల్ చల్ చేశారు. తాళం వేసి ఉన్న ఇంటిని టార్గెట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులు బీరువాలు పగులగొట్టి భారీగా నగదు, నగలను దోచుకెళ్లారు. గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ముత్యాల హేమలత అనే మహిళ తన చిన్ననాన్న నందయ్య ఇంటి బాగోగులు చూస్తోంది. ఈ నెల 11వ తేదీ (సోమవారం) ఉదయం 8 గంటల సమయంలో ఆమె నందయ్య ఇంటికి వెళ్లి చెట్లకు నీళ్లు పోసి, ఇంటికి తాళం వేసి తన నివాసానికి వెళ్లిపోయింది. బుధవారం (13వ తేదీ) ఉదయం తిరిగి వచ్చి చూడగా, ఇంటి ప్రధాన తలుపుల తాళాలు పగులగొట్టి ఉండటంతో ఆమె షాక్‌కు గురైంది. ఇంట్లోకి వెళ్ళి చూడగా, అగంతకులు బీరువాలను చిందరవందరగా పడేసి అందులోని సొత్తును దోచుకెళ్లారు. సుమారు 30 తులాల వెండి కడియాలు, 5 గ్రాముల బంగారం, రూ. 7,000 నగదు చోరీకి గురైనట్లు బాధితురాలు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు గంగాధర ఎస్సై వంశీకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలను సేకరించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

- మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి
- రవాణా, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి
- మొక్కజొన్న కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయి పరిశీలన



**భద్రాద్రి బ్యూరో, మే 13 ( తెలంగాణ వాణి)**

జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని ఇల్లందు వ్యవసాయ కమిటీ, చల్లసముద్రం, టేకులపల్లి, బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి కొనుగోలు, నిల్వ, లోడింగ్, రవాణా ప్రక్రియలపై సమీక్ష నిర్వహించారు

మొదటగా ఇల్లందు వ్యవసాయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడ నిల్వ ఉంచిన మొక్కజొన్న బ్యాగులు, కొనుగోలు వివరాలు, గోదాముల సామర్థ్యం, హమాలీల అందుబాటు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో 54 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ కమిటీ ప్రాంగణంలోని గోదాముల్లో సుమారు 3 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నట్లు అధికారులు వివరించారు. లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు గాను స్థానిక కూలీల ద్వారా అదనపు లోడింగ్ పనులు చేపడుతున్నామని అధికారులు కలెక్టర్‌కు తెలియజేయగా, రోజువారీ చెల్లింపులు వెంటనే చేపట్టి లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, నిల్వ స్థలాల కొరత నివారణకు గిరిజన భవనాలు, కళాశాలల ఫంక్షన్ హాల్స్ వంటి ప్రత్యామ్నాయ ప్రదేశాలను గుర్తించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

రవాణా ప్రక్రియ వేగవంతం చేసేందుకు ట్రాక్టర్లు, డీసీఎంలను కూడా వినియోగించుకోవాలని సూచించిన కలెక్టర్, రెండు రోజుల్లో లోడింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రేపల్లెవాడలోని చల్లసముద్రం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులు సరిపడా లారీలు అందుబాటులో లేకపోవడం, గన్ని బ్యాగుల కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా రవాణా శాఖ అధికారులతో మాట్లాడి తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే గన్ని బ్యాగుల కొరతపై డీఎం మార్క్ఫెడ్ అధికారులతో మాట్లాడి వెంటనే 50 వేల గన్ని బ్యాగులు సరఫరా చేయాలని సూచించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో 17 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొమరారం కొనుగోలు కేంద్రంలోని నిల్వలను కూడా కారేపల్లి గోదాములకు తరలిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కారేపల్లిలో 5 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉన్నందున అక్కడ నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

టేకులపల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్ టేకులపల్లి వ్యవసాయ కమిటీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని మొక్కజొన్న నిల్వలు, రవాణా సదుపాయాలు, హమాలీల అందుబాటు, గోదాముల పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో సుమారు 1,50,000 మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా కోదాడ మార్కెట్ యార్డుకు మొక్కజొన్న తరలిస్తున్నట్లు వివరించారు.



ప్రత్యామ్నాయ నిల్వల కోసం టేకులపల్లి ఉన్నత పాఠశాలలో తాత్కాలిక నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా పెట్రాల చిలక గ్రామంలో సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు చెందిన రెండు గోదాములు ఉండగా, వాటికి 10 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నట్లు వివరించారు. వెంటనే ఆ గోదాములను వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన అనుమతులు పొందాలని, తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

కొనుగోలు కేంద్రంలో ప్రస్తుతం 148 మంది హమాలీలు అందుబాటులో ఉన్నారని అధికారులు తెలపగా, రవాణా కోసం తగినన్ని లారీలు ఏర్పాటు చేసి నిల్వల తరలింపును వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో సుమారు 6 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. రవాణా ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్, గత మూడు రోజులుగా ట్రాక్టర్లతో కొనుగోలు కేంద్రం వద్ద వేచి ఉన్నామని రైతులు తెలియజేయగా, వెంటనే స్పందించి ట్రాక్టర్లలో ఉన్న మొక్కజొన్నను కొత్తగూడెం మార్కెట్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తగినన్ని గన్ని బ్యాగులు సరఫరా చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, రవాణా, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి నరేందర్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, కొనుగోలు కేంద్రాల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళను కోటీశ్వరులను చేస్తాం': రామగుండం శాసన సభ్యులు



గోదావరిఖని: ప్రతి మహిళను కోటీశ్వరురాలు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. బుధవారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని 46 వ డివిజన్ ఇందిరానగర్‌లో ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళను మహాలక్ష్మిగా గౌరవిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. ప్రతి మహిళా తన కాళ్ళ మీద తను నిలబడడానికి ఎలాంటి పూచీకత్తు లేకుండా సబ్సిడీ రుణాలను ఇస్తూ ప్రోత్సహిస్తున్నదని అన్నారు. స్వశక్తి మహిళలు ముందుకు వస్తే రుణాలు ఇప్పించి సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు మొదలైన స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించడానికి సంపూర్ణ సహకారం అందిస్తుందని అన్నారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణం మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెపుతున్నారని అన్నారు. రూ. 500 సబ్సిడీ గ్యాస్ కూడా పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నారని అన్నారు. ఎన్నికల్లో వాగ్దానం చేయకున్నా ఎన్నో కొత్త పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్నారని అన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు వెదికి వెదికి మరీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. స్థలం ఉన్నవారు అక్కడే కట్టుకోవచ్చని, లేనివారికి స్థలం ఇచ్చి ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం కూడా ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ పథకాలను అర్హులు ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మేయర్ మహంకాళి స్వామి గత ప్రభుత్వం తరహాలో కాకుండా తమ ప్రభుత్వం నాణ్యమైన, మన్నికైన చీరలను పంపిణీ చేస్తున్నదని గమనించాలని అన్నారు. పేదలు ఎక్కువగా నివసించే ఇందిరానగర్ ప్రాంతంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా మొదటగా చీరల పంపిణీ చేపట్టి కార్యక్రమాన్ని ప్రారంభించిడం పట్ల డివిజన్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా పలువురికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అధికారులతో పాటు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ విద్యార్థుల భవిష్యత్ ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. పదో తరగతిలో వివిధ సబ్జెక్టులలో ఫెయిల్ అయిన వారికి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేందుకు వీలుగా జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో రెమిడియల్ క్యాంప్ పేరిట ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని శంకర్ భవన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతోనూ భేటీ అయ్యారు. ఒకటి, రెండు సబ్జెక్టులలో తప్పిపోయినంత మాత్రాన అనవసర ఆందోళనకు గురి కావద్దని సూచించారు. అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు మరో మూడు వారాల వరకు సమయం మిగిలి ఉన్నందున ఏకాగ్రతతో శ్రద్ధగా చదువుకోవాలని, శిక్షణ తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.

మీరు మీ కోసం కష్టపడి చదివి మంచి మార్కులు సాధిస్తే, మీ తల్లిదండ్రులు కూడా ఎంతో సంతోషిస్తారని అన్నారు. జీవితంలో




ఓటములు ఎదురవడం సహజమేనని, వాటిని భవిష్యత్తు విజయాలకు సోపానాలుగా మార్చుకోవాలని హితవు పలికారు. ఉన్నత స్థానాలకు చేరాలంటే షార్ట్ కట్స్ అంటూ ఏవీ ఉండవని, విద్యార్థి దశలో కష్టపడితే జీవితం అంతా సుఖ సంతోషాలతో గడపవచ్చని మార్గనిర్దేశం చేశారు. స్పష్టమైన గమ్యాన్ని నిర్దేశించుకుని, ప్రణాళికాబద్ధంగా అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. అడ్వాన్స్డ్ సప్లిమెంటరీలో మంచి మార్కులు సాధించడమే లక్ష్యంగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, సెల్ ఫోన్లను కొన్నాళ్ళ పాటు పక్కన పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను కట్టడి చేయాలని, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం స్మార్ట్ ఫోన్ల విషయంలో కొంత కటువుగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల కోసం శంకర్ భవన్ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు వివిధ అంశాలలో అందిస్తున్న తర్ఫీదు గురించి ఆరా తీశారు. చిన్నారులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వారి అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి సెలవులను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని, డాన్స్, సింగింగ్, ఇండోర్ గేమ్స్ వంటి వాటిలో మెళుకువలను నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలు వేస్తూ, చక్కగా సమాధానాలు ఇచ్చిన చిన్నారులకు కలెక్టర్ ప్రత్యేకంగా బహుమతులు, చాక్లెట్లు అందజేశారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి పి. అశోక్, ఎంఈఓ లు సాయిరెడ్డి, అరవింద్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయన్న తదితరులు ఉన్నారు.

# యాప్‌లపై టెక్ నిపుణులేమంటున్నారంటే..?!



దేశ భద్రత పేరుతో పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు కేంద్ర ప్రభుత్వం భంగం కలిగిస్తోందా?! ఎందుకంటే పార్లమెంటు సమావేశాల సందర్భంగా మోడీ సర్కార్ సంచార్ సాథీ యాప్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించింది. అయితే ప్రతిపక్షాల నిరసనలతో ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్టు ప్రకటించింది. ఇదే కాదు.. నవంబర్ 24 కేంద్రం డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డిపిడిపి) చట్టం 2023లో నోటిఫై చేసిన నిబంధనలు పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉన్నాయని జర్నలిస్టు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో కేంద్రం అమలు చేయాలనుకున్న ఈ విధానాలు పూర్తిగా సమాచారానికి సంబంధించినవే కావడం గమనార్హం.

కేంద్రం తేవాలని ప్రయత్నించిన సంచార్ సాథీ యాప్ ద్వారా పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు ముప్పు వాటిల్లుతుందనేది బహిరంగ సత్యం. అయితే దీనిపై కేంద్రం చెబుతున్న మాటలు మరోలా ఉన్నాయి. పొరపాటున పోగట్టుకున్న లేదా దొంగిలించిన స్మార్ట్‌ఫోన్‌లను బ్లాక్ చేయడానికి, వాటిని ట్రాక్ చేయడానికి ఈ సంచార్ సాథీ యాప్ ఉపయోగపడుతుందని.. అందుకే ఈ యాప్‌ని తేవడానికి ప్రయత్నించినట్లు కేంద్రం చెప్పింది. అయితే అసలు ఈ యాప్‌పై టెక్ నిపుణులు ఏమంటున్నారంటే.. ప్రస్తుత కాలంలో స్మార్ట్‌ఫోన్లు ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయాయి. ఇవి వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచుతాయి. అందుకే..స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు చెప్పుకోలేని సమాచారాన్ని కూడా ఇవి భద్రంగా ఉంచుతాయి. అసలు చాలామంది వినియోగదారులకు తమ ఫోన్లలో ఇలాంటి యాప్ ఒకటి ఉందని వారికి తెలియకపోవచ్చు. కొద్దిమంది మాత్రమే ఫోన్లలో ఈ యాప్ గురించి శోధించి.. తొలగించడానికి ప్రయత్నిస్తారు.

ఈ యాప్ వల్ల జరిగే ప్రయోజనం కంటే.. వినియోగదారులకు నష్టమే ఎక్కువ జరుగుతుంది. ఈ యాప్ ద్వారా వ్యక్తిగత డేటాను సులభంగా పొందవచ్చు. కాల్ లాగ్‌లు, పరిచయాలు, మీరు ఎక్కడున్నది? మీ చరిత్ర, మీరు మాత్రమే గోప్యంగా ఉంచుకునే సమాచారాన్ని కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీరు పంపే సందేశాల్ని ఈ యాప్ ద్వారా సేకరించవచ్చు. అలాగే ఈ యాప్ వినియోగదారుల హక్కుల్ని కూడా దెబ్బతీస్తుంది. ఇది ఫోన్ పనితీరుపై కూడా ప్రభావితం చేస్తుంది. అందుకే స్మార్ట్‌ఫోన్లను రక్షించడానికని చేసే ప్రయత్నం.. మెరుగైన పద్ధతుల్లో ఉండాలి. ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ వ్యవస్థను బలోపేతం చేయవచ్చు. తప్పనిసరి అని భావిస్తే.. యాప్‌కు కోడ్ తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు.

# అంతరించిపోతున్న చిరుధాన్యాలు..



ఇంద్రవెల్లి : సంప్రదాయ వంటకాల్లో మనిషి ఆరోగ్యానికి కీలకమైన చిరు ధాన్యాలు పల్లెల్లో రాను రాను కను మరుగవుతున్నాయి. తాత, ముత్తాత కాలం నాటి మంచి పోషక విలువలు కలిగిన కొన్ని పంటలు కనిపించకుండా పోయాయి. రక్తపోటు, మధుమేహంతో బాధపడేవారికి చిరు ధాన్యాలు సరైన ఆహారమని ఆహార నిపుణులు చెబుతున్నారు. మనిషి శరీరానికి అవసరమైన మంచి పోషక విలువలు ఉన్న చిరు ధాన్యాలు కొర్రలు, సామలు, అండు కొర్రలు, అరికెలు, జొన్నలు వంటివి క్రమ క్రమణ తగ్గుతూ వస్తున్నాయి. ఆధునిక జీవన శైలిలో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టేందుకు చిరు ధాన్యాలు వాడకం తప్పని సరి అని ఆహారపు నిపుణులు తెలుపుతున్నారు. ఈ యుగంలో చాలా మంది రైతులు వాణిజ్య పంటల సాగు వైపు మొగ్గు చూపడంతో చిరు ధాన్యాల పంట సాగు అంతరించిపోతుంది. బాహ్య దేశాల ఆహారా రుచులకు ప్రజలు అలవాటు పడి మంచి పోషక విలువలు కలిగిన చిరు ధాన్యాలను వాడకం మర్చిపోవడంతో ఎన్నో అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. తాత, ముత్తాతల కాలంలో పండించిన చిరు ధాన్యాల స్థానంలో వాణిజ్య పంటల సాగు పెరగడంతో చిరు ధాన్యాలు అంతరించిపోతున్నాయి. చిరు ధాన్యాలు ఆహార ప్రయోజనాలే ,బరువు తగ్గదల,గుండె సంబంధిత వ్యాధులకి మేలు చేస్తుంది, తదితర సమస్యలకు రోగ నిరోధక శక్తి పెంపొందిస్తుందనీ ఆహారపు నిపుణులు చెబుతున్నారు. చిరు ధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు పరిష్కరించ బడుతాయి. పైత్యం, గుండె మంట కడుపు ఉబ్బరం, ఆడవారి రుతు సమస్యలు, కీళ్ల నొప్పుల వంటి సమస్యలకు ఔషద లాంటిది. కొర్రలు మధుమేహం వ్యాధిగ్రస్తులకు మంచి ఆహారం. వీటిలోయంటి ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.

జొన్న,కొర్రలలో అధిక పీచు పదార్థం,మాంసకృత్తులు, ఐరన్, మాంగనీసు, మెగ్నీషియం, భాస్వరం, విటమిన్స్ ఉండడంతో ప్రజల ఆరోగ్యానికి మెరుగు పరచడంలో చిరు ధాన్యాలు ఎంతో కీలకమవుతున్నాయి. వాణిజ్య పంటలకు దక్కుతున్న ప్రోత్సాహకం, కనీస మద్దతు ధర చిరు ధాన్యాలకు దక్కడం లేదు. ప్రభుత్వాలు చొరవ తీసుకొని చిరు ధాన్యాలకు కొనుగోలు కేంద్రాలతో పాటు కనీస మద్దతు ధర ఉండేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలని రైతులు కోరుతున్నారు. చిరు ధాన్యాల రైతులకు చైతన్యం అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని, చిరు ధాన్యాల సాగును లాభదాయకంగా మార్చడానికి మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించాలని రైతులు కోరుతున్నారు.

# సూక్ష్మంలో మోక్షం



ఒక ఊర్లో ఓ వస్త్ర వ్యాపారి ఉండేవాడు. ఒకరోజు అతడు అద్దంలో తల దువ్వుకుంటూ ఉండగా తెల్ల వెంట్రుకలు కనిపించాయి. వయసు పైబడుతున్నదనే బాధ అతనిలో మొదలైంది. ఒలికిన పాలు, పగిలిన అద్దం తిరిగిరావన్న విషయం గుర్తుకొచ్చింది. ఉన్నంతలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకున్నాడు. ప్రయత్నాలు ప్రారంభించాడు. అయితే అంగడి వదిలి బయటికి రాలేని పరిస్థితి. 'ఏం చేయాలా' అని ఆలోచించాడు. ఊరి పెద్దలను అడిగితే పరిష్కారం దొరుకుతుందని భావించాడు. 'ఖర్చు, శారీరక శ్రమ లేకుండా, అనుకున్నప్పుడు, కూర్చున్న చోటే, చేయగలిగే ఆరోగ్య రహస్యం ఏదైనా చెప్పమ'ని కనబడిన వారందరినీ అడిగాడు. అది సాధ్యమయ్యేపని కాదని చాలామంది తేల్చి చెప్పారు.

కొందరు నవ్వి ఊ రకున్నారు. మరికొందరు తిండి తగ్గించమని సలహా ఇచ్చారు. 'తింటే కదలలేను, తినకపోతే మెదలలేను కదా నేను' అని ఆ సలహాని అతను విననట్లే గమ్మున ఉండిపోయాడు. ఒకరోజు ఊర్లోని రాములవారి గుడి దగ్గర ప్రవచనాలు చెబుతూ ఉంటే అక్కడికి వెళ్లాడు. ఆ ప్రవచనకర్త ఉపన్యాసం అయ్యేంత వరకు అక్కడే ఉండి చిన్నగా తన బాధ చెప్పుకొన్నాడు.

ఆయన వ్యాపారి భుజం తట్టి 'నీకోసం నువ్వు రోజూ ఓ గంటసేపు వెచ్చించగలవా?' అని అడిగాడు. కచ్చితంగా చేస్తానని బదులిచ్చాడు వ్యాపారి. ప్రవచనకర్త పక్కనే ఉన్న పూల తోటలోకి వ్యాపారిని తీసుకెళ్లి సులభమైన నాలుగు ముద్రలు నేర్పాడు. 'అంగడిలో ఉన్నప్పుడు ఖాళీ సమయాల్లో ముద్రలో ఉండు. చేతిలోని ఒక్కో వేలు పంచభూతాలలో ఒక్కో దానిని సూచిస్తుంది. వాటిని కలపడం ద్వారా శరీరంలోని మూలకాలు సమతుల్యం అవుతాయి.

అలాగేఉదయంఅర గంట,సాయంత్రం అర గంట ప్రశాంత వాతావరణంలో కూర్చుని ఓంకారం పలుకు. ఇలా చేయడం ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం మెరుగుపడుతుంది' అని వివరించాడు. 'ఇన్నాళ్లూ ఇలాంటివి తెలియక, చేయక చాలా నష్టపోయాను కదా! మన భారత సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవి. సూక్ష్మంలో మోక్షంగా మనకు ఎన్నో మంచి విషయాలు తెలియజేశాయి' అని తలుస్తూ అక్కడినుంచి కదిలాడు.

# మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే అరికెలు..

## వీటిని తినకపోతే మీరు ఈ లాభాలను కోల్పోతారు..



ఆరోగ్యంగా ఉండేందుకు ప్రస్తుతం చాలా మంది మిల్లెట్స్‌ను తింటున్నారు. వీటినే చిరు ధాన్యాలు లేదా సిరి ధాన్యాలు అని కూడా పిలుస్తారు. చిరు ధాన్యాలు అనగానే చాలా మంది రాగులు, జొన్నలు, సజ్జలు అని గుర్తుంచుకుంటారు. కానీ వీటిల్లో ఇంకా అనేక రకాలు ఉన్నాయి. అవి కూడామనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఇక చిరు ధాన్యాల్లో ఒకటైన అరికెలను కూడా మనం తినవచ్చు. వీటినే కోడో మిల్లెట్స్ అని కూడా పిలుస్తారు. పూర్వం ప్రజలు అరికెలను కూడా ఎక్కువగానే తినేవారు. వీటితో జావ, ఉప్మా, అన్నం వంటివి వండి తినవచ్చు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అనేక పోషకాలను మనకు అందిస్తాయి. ఈ క్రమంలోనే అరికెలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

**జీర్ణ వ్యవస్థకు..:** అరికెలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అరికెలు ప్రీబయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అంటే వీటిని తింటుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చూస్తుంది. షుగర్ ఉన్నవారికి కూడా

ఇవి ఎంతో మేలు చేస్తాయి. అరికెల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇది షుగర్ ఉన్నవారికి ఉపయోగపడే విషయం. అలాగే టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు వీటిని తింటుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంటుంది.

**గుండె ఆరోగ్యానికి..:** అరికెలను తింటుంటే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. వీటిల్లో పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులనుతగ్గిస్తాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అరికెలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. అందువల్ల వీటిని తింటుంటే ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. వీటి వల్ల కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మోకాళ్ల నొప్పులను సైతం తగ్గించుకోవచ్చు. అలాగే గౌట్ ఉన్నవారు ఉపశమనం పొందవచ్చు.

**కొలెస్ట్రాల్ స్థాయిలకు..:** అరికెలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. వీటిని తింటే మెగ్నీషియం అధికంగా లభిస్తుంది. ఇది కండరాలను ప్రశాంతంగా మారుస్తుంది.

కండరాల నొప్పులను తగ్గిస్తుంది. రక్త సరఫరా నియంత్రణలో ఉండేలా చేస్తుంది. అరికెలలో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. దీని వల్ల హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా అరికెలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# మూఢనమ్మకం - ముప్పు!

ఒక ఊరిలో తేజ, కిరణ్ అనే ఇద్దరు స్నేహితులు ఉన్నారు. తేజ సైన్సుని నమ్మే తెలివైన అబ్బాయి. కిరణ్ జాతకాలు వంటి మూఢనమ్మకాలు కలిగిన అబ్బాయి . తేజ ఎప్పుడూ విజ్ఞాన శాస్త్ర పుస్తకాలు చదువుతూ, ప్రతి విషయాన్ని ఆలోచించి చేసేవాడు. కిరణ్ జ్యోతిష్కుడు చెప్పింది పాటించేవాడు. అదే ఊరిలో గణపతి శాస్త్ర అనే జ్యోతిష్యుడు ఉండేవాడు. ఆయన ఎప్పుడూ జాతకాలు, ముహూర్తాలు అంటూ జనాన్ని భయపెడుతూ ఉండేవాడు.

వార్షిక పరీక్షలు దగ్గరకు వచ్చాయి. తేజ స్నేహితుడు కిరణ్ చాలా కంగారు పడుతున్నాడు. చదవడం మానేసి, గణపతి శాస్త్ర దగ్గరకు వెళ్ళాడు. శాస్త్ర గారు కిరణ్ చేయి చూసి, 'నాయనా! నీ జాతకంలో




గ్రహాలుబాలేవు. నువ్వు ఎంత చదివినా లాభం లేదు. ఈఉంగరం పెట్టుకో, పరీక్షకు వెళ్ళే ముందు రాహుకాలం చూసుకో.. అప్పుడు మాత్రమే నువ్వు పాస్‌అవుతావు!' అని చెప్పి కొంత డబ్బు తీసుకున్నాడు.పరీక్షరోజు ఉదయంకిరణ్ తను బాగా చదివిన ప్రశ్నలు మననం చేసుకోకుండా, శాస్త్ర గారు చెప్పిన ముహూర్తం కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు. అప్పటికే ఇరవైనిమిషాలు ఆలస్యమయ్యింది. తీరా పరీ కేంద్రానికి వెళ్తుంటే దారిలో ఒక నల్ల పిల్లి ఎదురైంది. "అయ్యో! అపశకునం.. ఇప్పుడు పరీక్ష రాస్తే ఫెయిల్ అవుతానేమో!" అని భయపడి అక్కడే పది నిమిషాలు ఆగిపోయాడు. లోపలికి వెళ్ళేసరికి పరీక్ష మొదలై అరగంట అయిపోయింది. కంగారులో తెలిసిన జవాబులు కూడా మర్చిపోయాడు.

మరోవైపు తేజ మాత్రం, సమయానికి వెళ్లి ప్రశాంతంగా పరీక్ష రాశాడు. ఫలితాలు వచ్చాయి. తేజకు ఫస్ట్ మార్కులు వచ్చాయి, కిరణ్ మాత్రం ఫెయిల్ అయ్యాడు. ఏడుస్తూ కిరణ్, తేజ దగ్గరకు వచ్చాడు. 'నేను ఉంగరం పెట్టుకున్నాను, ముహూర్తం చూశాను, అయినా ఎందుకు ఫెయిల్ అయ్యాను?' అని అడిగాడు.

అప్పుడు తేజ నవ్వుతూ ఇలా అన్నాడు.

"కిరణ్! ఆకాశంలో ఎక్కడో ఉన్న గ్రహాలు మనం రాసే పరీక్షను ఎందుకు మారుస్తాయి? మనం బాగా చదివితే మెదడులో జ్ఞానం పెరుగుతుంది. కానీ చేతికి ఉన్న ఉంగరం కాదు కదా ! పిల్లి ఎదురైతే అపశకునం అనుకోవడం ఒక భ్రమ మాత్రమే.

ఆ పిల్లి తన పని మీద తాను వెళ్తుంటే, నువ్వు భయపడి నీ సమయాన్ని వృథా చేసుకున్నావు. ఆ పదినిమిషాలు ఉంటే నువ్వు మరికొన్ని జవాబులు రాసేవాడివి కదా?" అన్నాడు. .

తేజ మాటలతో కిర ణ్‌కుజ్ఞానోదయమైంది. "కష్టపడి చదవడమే తప్ప, మొక్కే రాళ్లు, చేతికి పెట్టుకునే ఉంగరాలు మన భవిష్యత్తును మార్చవు' అన్నాడు. అప్పుడు కిరణ్‌కి తెలిసివచ్చింది.

# 400 మీటర్లకు రూ 18 వేలు వసూలు!




ముంబై: అరకిలో మీటరు దూరం కూడా లేని గమ్యానికి ఒక విదేశీ పర్యాటకురాలి నుంచి క్యాబ్ డ్రైవర్ రూ.18 వేలు వసూలు చేసి దారుణంగా మోసగించాడు. బాధితురాలు ఈ విషయాన్ని ఎక్స్‌లో వెల్లడించింది. ఈ నెల 26న ముంబైలో అమెరికా పర్యాటకురాలు ముంబైలో హిల్టన్ హోటల్‌కు వెళ్లడానికి ఒక ట్యాక్సీ ఎక్కింది. ఒక క్యాబ్ డ్రైవర్, మరో వ్యక్తి కలిసి ఆమెను కారులో 20 నిమిషాలు తిప్పి, తీరాబయలుదేరిన ప్రదేశానికి కేవలం 400 మీటర్ల దూరంలోని ఆమె హోటల్‌లో దింపి, ఆమె దగ్గర నుంచి 200డాలర్లు (రూ.18, 000) వసూలు చేశారు. తనకుజరిగిన మోసాన్ని ఆమెఎక్స్‌లో తెలిపి, ఆ క్యాబ్ వివరాలుకూడా వెల్లడించడంతో స్పందించిన ముంబై సహర్ పోలీసులు క్యాబ్ డ్రైవర్ దేశ్‌రాజ్ యాదవ్ (20)ను అరెస్ట్ చేశారు.

# ఖతార్‌లో తెలంగాణ నారీశక్తి..

పక్కింటోడికి కష్టమొస్తేనే సంబంధం లేనట్లు వ్యవహరించే రోజులి వి. కానీ, ఆ మహిళమాత్రం దేశంకాని దేశంలో వలసకూలీల అవస్థలు తెలుసుకుంది. ఏజెంట్ మోసానికి బలై ఖతార్‌లో తెలుగువాళ్లు పడే దీనావస్థలు చూసి చలించింది.వారి కడుపునింపి ఇంటికి సాగనంపుతున్నది నందిని అబ్బగౌని. ఉద్యోగం కోసం గల్ఫ్‌బాటపట్టిన ఆమె.. నేడు ఐసీసీ కల్చరల్ కోఆర్డినేటర్ స్థాయికి ఎదిగింది. సేవా కార్యక్రమాలను విస్తరించి నారీశక్తి పురస్కారాన్ని సైతం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికుల గొం తుకైన ఈ తెలంగాణ బిడ్డను.. జిందగీ పలకరించింది. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే నేను పుట్టింది మేడ్చల్ జిల్లాలోని అలియాబాద్. పెరిగిందంతా హైదరాబాద్. నాన్న సిండికేట్ బ్యాంక్‌లో ఉద్యోగి. అమ్మ గృహిణిగా మా ఆలనాపాలనా చూసుకున్నది. ఎంబీఏ పూర్తి చేసిన నేను..మజీద్‌పూర్‌కు చెందిన మా మేనబావ శ్రీధర్‌ను ప్రేమిం చి 2008లో పెళ్లి చేసుకున్నాను. ఉద్యోగరీత్యా ఆయన 2011లో ఖతార్‌కు వెళ్లగా, నేను 2013లో వెళ్లాను. అప్పటికే మాకిద్దరు అమ్మాయిలు. గతంలో హైదరాబాద్‌లో ఉద్యోగ అనుభవం ఉండటంతో ఖతార్‌లో కూడా ఆయనతోపాటు ఉద్యోగంలో చేరా. ఆఫీస్, ఇల్లు ఇవే ప్రపంచమని బతుకుతున్న నన్ను.. ఖతార్ పరిస్థితు లు పూర్తిగా మార్చాయి. ఇక్కడి ఎండలను చూసి బెంబెలేత్తిపోయేదా న్ని. ఏసీలో కూర్చొని పనిచేసే మాకే అంత భయముంటే.. నిత్యం ఎండలోనే పనిచేసే కార్మికులను తలచుకుంటేనే గుండె తరుక్కుపో యేది. కానీ, అప్పుడు వాళ్లకోసం ఏమీ చేయలేని పరిస్థితి నాది. ఆ రెండు సంఘటనలే..: ఒకరోజు ఆఫీస్‌కు వెళుతున్నప్పుడు ఏజెంట్ల చేతిలో మోసపోయిన ఓ ముస్లిం యువతి కనిపించింది. ఆమె బాధను చూసి, వెంటనే ఆమెను ఖతార్‌లోని భారత రాయబార కార్యాలయా నికి తీసుకెళ్లాను. ఆమెకు జరిగిన అన్యాయాన్ని అధికారులకు వివరిం చాను. వాళ్ల సహకారంతో ఆ అమ్మాయిని తిరిగి స్వదేశానికి పంపిం చాను. అది నా జీవితంలో ఎదురైన మొదటి అనుభవం. ఇక రెండో ఘటన మాత్రం.. నా జీవితాన్నే మార్చేసింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన 21మంది యువకులు ఏజెంట్ల మోసానికి బలైపోయారు. ఎడారి దేశంలో పనిదొరక్క, ఇంటి నుంచి తెచ్చుకున్న డబ్బులు అయిపోవడంతో పస్తులుండ టం.. నన్ను ఎంతగానో కలిచివేసింది. వాళ్లకు తిండిపెట్టి, ఒకనెల రూమ్ రెంట్ కట్టి తిరిగి వాళ్లను మన దేశానికి పంపించాను. ఇలాంటి బాధితులు చాలామంది ఉన్నారని అప్పుడే తెలుసుకున్నా. వాళ్లందరికీ నావంతు సహాయం చేసేందుకు నా జీతంలో పదిశాతం డబ్బులను కేటాయించడం మొదలుపెట్టా.

గుర్తుంచుకొని మరీ..: ప్రపంచాన్ని వణికించిన కరోనా సంక్షోభంలో ఎంతోమంది వలసకూలీలు ఇబ్బంది పడ్డ విషయం మనకు తెలిసిందే కదా. అప్పటికే తెలుగు రాష్ట్రాలనుంచి వచ్చిన వలసకార్మి కులు 'మేము సచ్చినా ఈ దేశంలో ఉండం. మా దేశానికి పంపించ ండి' అంటూ అభ్యర్థనలు చేశారు. ముందుగా వృద్ధులు, రోగులు, గర్భిణులు, బాలింతలను అత్యవసరంగా పంపించేందుకు డేటా సిద్ధం చేసుకున్నాం. ఆసమయంలోనే ఓ మహిళ నా వద్దకు వచ్చి.. 'నేను సరోగసి ద్వారా బిడ్డకు జన్మనిచ్చాను. ఆ పాప ప్రస్తుతం భారత్‌లో ఉంది.ఆమెను వెంటనే చూడాలి. దయచేసి నన్ను పంపించండి' అంటూ వేడుకుంది. తాను గర్భం దాల్చకపోయినా బిడ్డకోసం అధికారులను ఒప్పించి ఆమెను ఫ్లయిట్ ఎక్కించా. ఆవిడ ఇటీవల ఖతార్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమానికి తన బిడ్డతో వచ్చి నన్ను గుర్తుపట్టిమరీ కృతజ్ఞతలు చెప్పింది. సహాయం చేసిన నేను ఎప్పుడో మరిచిపోయా! కానీ, ఆమె మాత్రం గుర్తుపెట్టుకుంది. ఎంతో సంతోషం కలిగిన సంఘటన అది. మనపండుగకు ప్రాణం..: ఖతార్‌లోని తెలుగువాళ్లలో ఏపీకి చెంది న వాళ్లే ఎక్కువ ఉంటారు. నేను వచ్చిన కొత్తలో బతుకమ్మ పండక్కి, బతుకమ్మ ఆడుకునేందుకు ఆఫీస్‌నుంచి తొందరగా వెళ్తుంటే ఎగతాళి చేసేవాళ్లు. అప్పుడే అనుకున్నా.. విదేశాలకు కూడా మన సంస్కృతిని పరిచయం చేయాలని. ఈ దేశంలో ఏ కార్యక్రమం చేయాలన్నా ప్రభుత్వం అనుమతి పొందాలి. అప్పటికే మా ఆయన ఓ సంఘంలో సభ్యుడిగా ఉన్నందున.. వారి అధ్వర్యంలో బతుక మ్మ సంబురాలను ఖతార్‌లో తొలిసారి నిర్వహించా. ఆ తరువాత 2019లో కొంతమందిమి కలిశాం. ఇక అప్పటిను ంచి పండుగలు-పబ్బాలన్నీ అధికారికం గా చేయడం ప్రారంభించాం. ఆంధ్రప్రదే శ్‌కు చెందిన వాళ్లు కూడా ఇందులో సభ్యులుగా చేరడం విశేషం. ఒకవైపు గల్ఫ్ కార్మికులకు చేయూతనిస్తూ, మరో వైపు తెలుగు సంస్క ృతికి దోహదం చేస్తు న్నందుకు.. నా సేవలను గుర్తించి భా రత రాయబార కార్యాలయం 2024లో ఇండియన్ కల్చరల్ సెంటర్(ఐసీసీ)కి నన్ను నామినేట్ చేసింది.



# కమల్-రజనీ మూవీలో త్రిష

తమిళనాడులో ఎన్నికల సందడి మొదలు.. గత కొన్ని రోజులుగా త్రిష పేరు మార్మోగిపోతోంది. ముఖ్యమంత్రిగా తమిళ సూపర్‌స్టార్ విజయ్ ప్రమాణ స్వీకారోత్సవంలోనూ త్రిష ప్రధాన ఆకర్షణగా నిలిచారు. తమిళనాడు రాజకీయాల్లోకి ఆమె కూడా ప్రవేశిస్తారన్న ప్రచారం సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. అయితే ఆమె వరుస సినిమాలతో సందడి చేయబోతోంది. మరోవైపు కొత్త ప్రాజెక్టుల విషయంలోనూ ఆమె పేరు బలంగా వినిపిస్తోంది. రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి చేయనున్న సినిమాలోనూ త్రిష కథానాయికగా నటించనున్నట్టు సమాచారం. నాలుగున్నర దశాబ్దాల తర్వాత రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆ సినిమాలోనే త్రిష ఓ కథానాయికగా నటించనున్నట్టు తెలుస్తోంది. అదే నిజమైతే ఈ కలయిక మరింత ప్రత్యేకం కానుంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన అనంతరం ఇన్‌స్టాలో ఓ పోస్ట్‌ని పంచుకున్నారు త్రిష. ప్రేమ ఎప్పుడూ గట్టిగానే వినిపిస్తుంది... అనే వ్యాఖ్యని జోడిస్తూ, తన ముస్తాబు వెనకున్న తన బృందానికి కృతజ్ఞతలు చెప్పింది.

# మీనాక్షికి వరుస అవకాశాలు



**హైదరాబాద్, మే 12:** తెలుగు సినీ పరిశ్రమలో కథానాయికల ప్రయాణం ఎప్పుడు ఎలా మారుతుందో చెప్పడం కష్టం. ఒక విజయం వస్తే అవకాశాలు వరుసగా వస్తుంటాయి. అయితే ఒకే నిర్మాణ సంస్థలో వరుసగా అవకాశాలు దక్కడం మాత్రం చాలా అరుదుగా జరుగుతుంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈ అరుదైన గుర్తింపును అందుకుంటోంది నటి మీనాక్షి చౌదరి. హారిక హాసిని, సితార సంస్థలకు ఆమె ఇప్పుడు అత్యంత నమ్మకమైన కథానాయికగా మారినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. మీనాక్షి చౌదరి ప్రయాణం సితార సంస్థతో ప్రత్యేకంగా కొనసాగుతోంది. ఇప్పటికే ఈ సంస్థ నిర్మించిన చిత్రాల్లో దుల్కర్ సల్మాన్ సరసన 'లక్కీ భాస్కర్', నవీన్ పోలిశెట్టి జోడీగా 'అనగనగా ఒక రాజు' చిత్రాల్లో నటించింది. అలాగే హారిక హాసిని నిర్మాణంలో మహేష్ బాబు హీరోగా వచ్చిన 'గుంటూరు కారం' చిత్రంలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. సాధారణంగా ఒక సినిమాలో నటించిన తర్వాత కథానాయికలు ఇతర నిర్మాణ సంస్థలకు వెళ్లడం సహజం. కానీ మీనాక్షి విషయంలో మాత్రం నిర్మాత నాగవంశీ బృందం పూర్తి నమ్మకంతో వరుస అవకాశాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఆమెకు వరుసగా చిత్రాలు ఆఫర్ చేస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, సితార సంస్థలో మీనాక్షి తన ఐదో చిత్రాన్ని కూడా ఖరారు చేసుకున్నట్లు తెలుస్తోంది. తమిళ స్టార్ హీరో ఐ కార్తీ, దర్శకుడు కళ్యాణ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రంలో మీనాక్షిని కథానాయికగా ఎంపిక చేసినట్లు సమాచారం. 'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సితార సంస్థకు విజయాలు అందించిన కళ్యాణ్ శంకర్, ఇప్పుడు మరో వినోదాత్మక చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల ఈ సినిమా పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో నిశ్శబ్దంగా జరిగినట్లు సమాచారం. కేవలం వెండితెరపైనే కాకుండా డిజిటల్ వేదికలపై కూడా మీనాక్షి దూసుకుపోతోంది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా సితార సంస్థ నిర్మిస్తున్న ఒక వెబ్ ధారావాహికలో కూడా ఆమె నటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకే నిర్మాణ సంస్థలో ఐదు ప్రాజెక్టులు దక్కడం అంటే ఆ సంస్థకు ఆమె ఎంత అదృష్టకరమైన కథానాయికగా మారిందో అర్థమవుతోందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఆమె చేతిలో కార్తీ సినిమా తో పాటు నాగచైతన్య నటిస్తున్న 'వృషకర్మ', అలాగే హిందీలో 'భాగమ్ భాగ్ 2' వంటి భారీ చిత్రాలు ఉన్నాయి. అందం మాత్రమే కాకుండా నటనలోనూ మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న ఈ హర్యానా భామ, రాబోయే రోజుల్లో టాలీవుడ్ అగ్ర కథానాయికల జాబితాలో చోటు దక్కించుకోవడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# విడాకుల జాబితాలో మరో నటి



నటి మౌనీరాయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక వార్త కొన్ని రోజులుగా నెట్టింట వైరల్ అవుతోంది. భర్త సూరజ్ నంబియార్‌తో ఆమె విడిపోతున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలకు బలం చేకూర్చేలా ఇన్‌స్టాగ్రామ్‌లో వీరిద్దరూ ఒకరికొకరు అన్‌ఫాలో చేసుకున్నారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీ రాయ్ తనకు సంబంధించిన విషయాలను పంచుకుంటూ టూర్స్ ఫొటోలను షేర్ చేస్తుంటారు. కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. అలాగే రూమర్స్‌ను ఇద్దరూ ఖండించకపోవడంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. 2022 జనవరిలో తన ప్రియుడు సూరజ్ నంబియార్‌ను మౌనీరాయ్ గోవాలో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. మౌనీరాయ్ 'విశ్వంభర'లో ఓ స్పెషల్ సాంగ్ చేసినట్లు సమాచారం. చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు మౌనీరాయ్‌తో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు తెలుస్తోంది.

# నెటిజన్‌కు సీరత్ ఘాటు సమాధానం

**హైదరాబాద్, మే 12:** అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా నటి సీరత్ కపూర్ ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ కొన్ని ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. అల్లు అర్జున్‌తో కలిసి ప్రైవేట్ విమానం వద్ద దిగిన ఈ చిత్రాలు అభిమానులను ఆకట్టుకున్నాయి. అయితే ఈ ఫొటోలపై స్పందించిన ఓ నెటిజన్ అత్యుత్సాహం ప్రదర్శిస్తూ సీరత్‌పై అగౌరవకర వ్యాఖ్య చేశాడు. "నువ్వు అల్లు అర్జున్ ఆస్తి" అంటూ చేసిన ఈ వ్యాఖ్య సామాజిక మాధ్యమాల్లో చర్చకు దారితీసింది. ఒక నటిని వస్తువుతో పోలుస్తూ చేసిన ఈ వ్యాఖ్యపై సీరత్ కపూర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సదరు నెటిజన్‌కు ఏమాత్రం తగ్గకుండా గట్టిగా సమాధానం ఇచ్చారు. "ముందు మర్యాదగా మాట్లాడటం నేర్చుకోండి" అంటూ ఆమె తన స్పందనను ప్రారంభించారు. మహిళల ఉనికిని తక్కువ చేసి చూసే ధోరణిని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. "ఒక స్త్రీ ఎప్పటికీ ఎవరి ఆస్తి కాదు. ఆమెకు తనదైన గుర్తింపు, సొంత ఆలోచనలు, కలలు ఉంటాయి" అంటూ సీరత్ స్పష్టం చేశారు. మహిళలను ఎవరి ఆధీనంలో ఉండే వస్తువుల్లా చూడటం మానుకోవాలని, సమాజంలో వారికి ఉన్న ప్రత్యేక వ్యక్తిత్వాన్ని గౌరవించాలని హితవు పలికారు. సీరత్ కపూర్ ఇచ్చిన ఈ సమాధానానికి సామాజిక మాధ్యమాల్లో విశేష స్పందన లభిస్తోంది. కేవలం సినీ ప్రముఖులే కాకుండా, సామాన్య మహిళలు కూడా ఆమె వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో ఎదుటివారిని, ముఖ్యంగా మహిళలను కించపరిచే హక్కు ఎవరికీ లేదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఇంటర్నెట్ వేదికగా ట్రోలింగ్ చేసే వారికి సీరత్ స్పందన ఒక గట్టి హెచ్చరికలా నిలిచిందని పలువురు కామెంట్లు చేస్తున్నారు. ఆమె చూపిన ధైర్యసాహసాలపై సినీ వర్గాల నుంచి కూడా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# కష్టాలపై అంజలి పోరాటం



**హైదరాబాద్, మే 12:** అందాల భామ అంజలి వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ఇప్పటికే యాభైకి పైగా చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం, వ్యక్తిగత జీవితంలో ఎదురైన కష్టాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'గీతాంజలి' సినిమా గురించి మాట్లాడుతూ, భయానక కథాంశంతో పాటు కథానాయిక ప్రాధాన్య పాత్రలో నటించడం తనకు ప్రత్యేక అనుభవమని అంజలి తెలిపారు. జీవితంలో ఎదురైన ప్రతి సంఘటనను తాను సానుకూలంగానే స్వీకరిస్తానని, జరిగేదంతా మంచికేనని నమ్ముతానని చెప్పారు. తన నేపథ్యం గురించి మాట్లాడిన అంజలి, తాను రాజోలులో పుట్టి అక్కడే పాఠశాల విద్య పూర్తిచేశానని తెలిపారు. అనంతరం చెన్నై, హైదరాబాద్ నగరాల్లో గడిపిన ఆమె, నటనపై ఆసక్తితో సినీ రంగంలోకి అడుగుపెట్టినట్లు చెప్పారు. మోడలింగ్ ప్రారంభించిన కొద్ది నెలల్లోనే తమిళం, తెలుగులో అవకాశాలు రావడంతో పెద్దగా కష్టపడాల్సిన అవసరం రాలేదని వెల్లడించారు. కెరీర్ ప్రారంభంలో 'జర్నీ' చిత్రం ద్వారా గుర్తింపు వచ్చిందని, తర్వాత 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమాతో తెలుగులో తన నటనను నిరూపించుకోగలిగానని అంజలి పేర్కొన్నారు. అయితే కెరీర్ సాఫీగా సాగుతున్న సమయంలో కొన్ని వ్యక్తిగత, ఆర్థిక సమస్యలు ఎదురయ్యాయని తెలిపారు. కుటుంబ సభ్యులు, దర్శకుడు కలంజియంతో సహా కొందరి స్వార్థపూరిత చర్యల వల్ల తాను ఆర్థిక మోసాలకు గురయ్యానని అంజలి ఆరోపించారు. ప్రస్తుతం ఈ వ్యవహారం న్యాయస్థానంలో విచారణలో ఉందని స్పష్టం చేశారు. ఈ పరిస్థితుల కారణంగా మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురైన తాను, స్వచ్ఛందంగానే సినీ పరిశ్రమకు కొంతకాలం దూరంగా ఉన్నట్లు తెలిపారు. ఈ విరామాన్ని చాలామంది తాను కనిపించకుండా పోయానని భావించారని, కానీ తాను ఎక్కడికీ పారిపోలేదని అంజలి స్పష్టం చేశారు. తన స్నేహితులు, సన్నిహితులకు తాను ఎక్కడ ఉన్నానో తెలుసని చెప్పారు. 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' విజయం తర్వాత వచ్చిన గుర్తింపును తాను ఆస్వాదించానని, కానీ ఆ తర్వాత వచ్చిన సమస్యలు జీవితాన్ని కఠినంగా మార్చాయని తెలిపారు. అయితే కష్టాలను అధిగమించి మళ్లీ కెరీర్‌పై దృష్టి పెట్టడం తనకు గొప్ప విజయంగా భావిస్తున్నట్లు అంజలి పేర్కొన్నారు. సినీ పరిశ్రమలో తనకు ప్రత్యేకంగా ఎలాంటి అండదండలు లేకపోయినా, మంచి స్నేహితుల వర్గం ఎప్పుడూ తనకు తోడుగా నిలిచిందని చెప్పారు. ఎదురైన అన్ని సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, పూర్తి ఆత్మవిశ్వాసంతో తన సినీ ప్రయాణాన్ని మళ్లీ నిర్మించుకుంటున్నట్లు అంజలి వెల్లడించారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavani1@gmail.com